నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 04, ఆగష్టు 2025 | 16 పేజీలు




# లారీ ఢీకొని ఇద్దరు మృతి

## ఒకరికి తీవ్ర గాయాలు

భువనగిరి రూరల్ ఆగస్టు 3
ప్రభాతవార్త

లారీ ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన భువనగిరి పట్టణ కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన

2లో...



- దారి మళ్లిన రూ.కోట్ల ప్రజా ధనం వెనక్కి వచ్చేనా!
- షోకాజ్ నోటీసులతోనే మమా
- అక్రమాలకు చక్రం తిప్పిన బాధ్యులపై ఊసే లేని చర్యలు
- సెంటర్ ఇంచార్జీల చేతుల్లోనే ఎఈఓల లాగిన్, యూజర్ ఐడీలు
- లోతైన విచారణ జరిపిస్తే వెలుగులోకి మరిన్ని అక్రమాలు
- రాష్ట్ర విజిలెన్స్ ఉన్నతాధికారికి చేరిన నిధుల గోల్‌మాల్ వ్యవహారాలు
- నేడో.. రేపో రంగంలోకి రాష్ట్ర విజిలెన్స్ అధికారులు..
- ఇప్పటికే సమగ్ర వివరాల సేకరణ
- అక్రమార్కుల్లో గుండెల్లో పరుగెడుతున్న రైళ్లు






# కొండను తవ్వి.. ఎలుకలను పట్టారు

## అస్సలు గుట్టు విప్పని విచారణ నివేదికలు

ప్రభాతవార్త - భువనగిరి

ధాన్యం కొను'గోల్'మాల్ వ్యవహారంలో కళ్ల బైర్లు కమ్మె అక్రమాల బాగోతాలపై విచారణ కొండను తొవ్వి ఎలుకలు పట్టినట్లుగా సాగినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకపోయినా వచ్చినట్లు రికార్డులు సృష్టించి లారీల్లో ధాన్యం బస్తాలను మిల్లుకు పంపినట్లు, సదరు ధాన్యం బస్తాలు మిల్లుల్లో దిగుమతి అయినట్లు తప్పుడు ట్రక్ షీట్లను సృష్టించిన బాగోతం

2లో..



- 2011 జులై 30న స్నేహితుల దినోత్సవాన్ని ప్రకటించిన ఐక్యరాజ్యసమితి
- కల్మషం లేనిది స్నేహం
- ఫ్రెండ్షిప్ బాండ్లను కట్టుకొని బహుమతులు ఇచ్చిపుచ్చుకున్న స్నేహితులు
- కష్ట సమయాల్లో ఆశా కిరణంగా మారే వారే స్నేహితులు
- ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఆనందోత్సాహాలతో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం

## ఆత్మగా పెనవేసుకున్న.. బంధం

# స్నేహం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మానవ జీవితంలో ప్రతి ఒక్కరికి సమస్యలు ఉంటాయి. కొందరు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుంటారు. ఏ రకమైన సమస్యలు కావచ్చు. వాటిని అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నిస్తారు. ఈ క్రమంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటారు. సమస్యలతో సతమతమవుతూ బాధపడుతున్న వారికి అండగా నిలబడి ధైర్యం చెప్పి ముందుకు సాగమని ప్రోత్సహించే వారే నిజమైన స్నేహితులు. స్నేహానికి మించిన బంధం మరొకటి లేదు.

2లో..





## అర్హతలున్నా ఆ దళిత వృద్ధురాలికి దక్కని..

# ఇందిరమ్మ ఇల్లు

- కూలిన సగం ఇల్లే ఆమెకు అద్దాలమేడ
- జాలి చూపని అధికారులు
- బిక్కు బిక్కుమంటూ కాలం వెల్లదీత
- అనంతారం గ్రామంలో చాడ పెంటమ్మ జీవిత యథార్థం

2లో..

## కొండను తొవ్వారు.. ఎలుకలను పట్టారు

**(మొదటి పేజీ తరువాయి..)**

యాదాద్రి భువనగిరి జిల్లా సంగెం గ్రామంలో చోటు చేసుకున్న వైనంపై "ప్రభాతవార్త" వెలుగులోకి తీసుకువచ్చింది. ఈ విషయంపై దోషులు ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలంటూ సాక్షాత్తు జిల్లా కలెక్టర్ జిల్లా కో-ఆపరేటీవ్ అధికారుకుల ఆదేశాలు జారీ చేశారు. విచారణలో భాగంగా వెళ్లిన అధికారులు వాస్తవంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిజంగా ఏ రైతు ధాన్యం ఎన్ని బస్తాలు అమ్ముకున్నారో, వాటిని ఏ ట్రక్ షీటులో ఏ రైస్ మిల్లుకు తరలించారో వివరాలను సేకరించడంతో పాటు సదరు ట్రక్ షీట్లల్లో పేర్కొన్న రైతుల వివరాలను చేర్పులు మార్పులు చేస్తూ నగదు చెల్లింపు జాబితాలో వివరాలను పొందుపర్చిన వైనంపై దృష్టి సారించలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ధాన్యం తేకపోయినా తెచ్చినట్లు తప్పుడు రికార్డులు తయారు చేసి పంపాలని, ఈ అక్రమాల్లో కీలక పాత్ర పోషించిన బాధ్యులపై చర్యలు తీసుకోకపోతున్న తీరు పట్ల అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. ఇప్పటికే యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వం వేలం వేసిన ధాన్యంను కొంత మంది మిల్లర్లు మిల్లుల్లో లేకుండా మాయ చేసిన సంఘటనలపై జిల్లా కలెక్టర్ తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో దిగుమతి చేసుకున్న ధాన్యంను సైతం కొన్ని మిల్లుల్లో మాయం చేశారన్న ఆరోపణలు లేకపోలేదు. జిల్లాలో ఇప్పటి వరకు వేలం వేసిన పెండింగ్ ధాన్యంతో పాటు గత ఖరీఫ్ సీజన్‌కు చెందిన ధాన్యం నిల్వలు ఏ ఏ మిల్లుల్లో ఎంత నిల్వలు ఉందో వెల్లడించడానికి సంబంధిత అధికారులు నిరాకరిస్తుండటంతో అక్రమాలు చోటు చేసుకున్నాయనడానికి మరిన్ని అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. బీబీనగర్, చౌటుప్పల్, వలిగొండ, పోచంపల్లి మండలాల పరిధిలో నిర్వహించిన కొన్ని కొనుగోలు కేంద్రాల్లో బోగస్ రైతులను సృష్టించి రూ.లక్షల ప్రజా ధనాన్ని పక్కదారి పట్టించార్నన ఆరోపణలపై విచారణ జరపడానికి వెనుకంజ వేస్తున్నట్లు విమర్శలు వెల్లవెత్తుతున్నాయి. ఇటీవల జిల్లాలో ఓ రైస్ మిల్లులో దిగుమతి చేసుకున్న ధాన్యం మాయం చేశారని కొంత మంది ఏకంగా రాష్ట్ర సివిల్ సప్లై కమీషనర్‌తో పాటు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

**సెంటర్ ఇంచార్జీలు, మిల్లర్లు కుమ్మక్కుతోనే అక్రమాలకు బీజం..**

ధాన్యం కొనుగోళ్ల వ్యావహారంలో కొంత మంది సెంటర్ ఇంచార్జీలు, కొంత మంది మిల్లర్ల కుమ్మక్కుతోనే అక్రమాలకు బీజం ఏర్పడింది. ఏఈఓల వద్ద ఉండాల్సిన లాగిన్స్, యూజర్ ఐడి, పాస్వార్డులు సెంటర్ ఇంచార్జీలు చేతుల్లోకి తీసుకోవడంతోనే బోగస్ రైతుల నమోదుకు ఆజ్యం పోసినట్లు అయ్యింది. సెంట్ భూమి లేకపోయినా ఎకరాల్లో భూములు ఉన్నట్లు సృష్టించడంతో పాటు కౌలు రైతుల పేరిట తప్పుడు వివరాలను నమోదు చేసి నిధుల దుర్వినియోగానికి సహకరించిన ఆ శాఖా సిబ్బందిపై విచారణ జరుపకపోయిన తీరు పట్ల అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.

**నగదు చెల్లింపుల జాబితాలపై కూపీ లాగితే వెలుగులోకి మరిన్ని అక్రమాలు..**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నమోదు చేసిన ట్రక్ షీట్ల వివరాలపై, నగదు చెల్లింపుల వివరాలపై గ్రామాల వారీగా సమగ్ర విచారణ జరిపిస్తే అనేక అక్రమాలు వెలుగు చూసే అవకాశాలు లేకపోలేదు. జిల్లా పరిధిలోని ఒక మండల సెంటర్ ఇంచార్జీ తనకు సెంట్ భూమి లేకపోయినా తన పేరిటనే భూములు ఉన్నట్లు ఎఈఓ లాగిన్‌లో పొందుపర్చి సుమారుగా రూ.30 లక్షల వరకు జమ చేసుకున్నట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది. జిల్లాలో సెంటర్ ఇంచార్జీలుగా, ట్యాబ్ ఎంట్రీ ఆపరేటర్లుగా వ్యవహారించిన వ్యక్తుల ఆధార్ కార్డుల నెంబర్లతో నగదు చెల్లింపుల వివరాలను పోల్చి చూస్తే అనేక అక్రమాల బాగోతాలు బయటపడే అవకాశాలు లేకపోలేదు.

**రాష్ట్ర విజిలెన్స్ శాఖకు చేరిన అక్రమాల గుట్టు..**

బోగస్ రైతులను సృష్టించిన రూ.లక్షల ప్రజా ధనాన్ని మింగిన అక్రమార్కుల బాగోతాలు రాష్ట్ర విజిలెన్స్ ఉన్నతాధికారుల బృందానికి చేరింది. ప్రస్తుతం జిల్లాలో ఏ రైస్ మిల్లు నుంచి ఎంత సిఎంఆర్ పెండింగ్‌లో ఉందో, అందుకు సంబంధించిన ధాన్యం నిల్వలపై కూపీ లాగేందుకు నేడు.. రేపో జిల్లాలో విజిలెన్స్ శాఖా బృందాలు రంగంలోకి దిగే అవకాశాలు లేకపోలేదు. ఈ అక్రమాల వ్యవహారాలు రోజుకో వైపు మలుపు తిరుగుతుండటంతో క్షేత్ర స్థాయిలో ధాన్యం నిల్వలు లేకపోయినా కొంత మంది మిల్లర్లు అధికారులను తప్పుదారి పట్టించారన్న ఆరోపణలు వెలువడుతున్న నేపధ్యంలో అస్సలు గుట్టు విప్పేందుకు విజిలెన్స్ శాఖ మిల్లుల వారీగా క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు రానున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.



## అన్ని అర్హతలు ఉన్నా.. ఆ దళిత వృద్ధురాలికి దక్కని ఇందిరమ్మ ఇల్లు

**గుండాల ,ఆగస్టు 3 ప్రభాతవార్త:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కిరాయి ఇళ్లలో అస్థిర జీవితాలు గడిపే పేద ప్రజలకు ఆశకిరణంగా నిలుస్తోంది. కానీ అర్హతలన్నీ ఉన్నప్పటికీ చాడ పెంటమ్మ అనే 80 సంవత్సరాల దళిత వృద్ధురాలు మాత్రం ఆ పథకం వరం నుండి దూరంగా నిలబడిన విషాద కథనంగా మారింది.

**కూలిన ఇంట్లో జీవితం – అధికారుల కన్ను పడని వాస్తవం**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామానికి చెందిన పెంటమ్మకు 30 ఏళ్ల క్రితం ఇంటి స్థలం కేటాయించి ఓ పెంకుటిల్లు నిర్మించి ఇచ్చారు. అది ఆమె కుటుంబానికి ఏకైక ఆస్తి. కాలం గడిచే సరికి ఆ ఇల్లు శిథిలమై, చివరకు పూర్తిగా కూలిపోయింది. ప్రాణహాని భయంతో ఎప్పటికప్పుడు బిక్కుబిక్కుమంటూ, పైకప్పుగా పరుదాలు కప్పుకొని, లోపల విషపూరిత జీవులు సంచరిస్తున్నా కూడా అక్కడే ఉండాల్సిన దుస్థితిలో ఉంది పెంటమ్మ.

**కుటుంబం కన్నీటి నేపథ్యం..**

పెంటమ్మకు ఐదుగురు సంతానముంటే కూడా భూమిలేకపోవడంతో వారు వలస వెళ్ళిపోయారు. ఒక్క కుమారుడు గ్రామంలో ఉన్నా, ఆ కుటుంబం కూడా అద్దె ఇంట్లో నివసిస్తోంది. ఇలా కుటుంబం మొత్తం నిరుపేద స్థితిలో ఉన్నా, ఇల్లు మంజూరు కావాల్సిన పెంటమ్మను ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అధికారులు మర్చిపోయారు.

**ప్రభుత్వం మాటలు.. అధికారులు చేతలేకం!**

ప్రభుత్వం తరఫున "పార్టీలతీతంగా అర్హులకు ఇళ్లు" అన్న నినాదం గర్భం దాల్చినా, స్థానిక అధికారులు మాత్రం పెంటమ్మ విషయంలో కనికరం చూపలేదు. పెంకుటిల్లు కూలిపోవడాన్ని ఖిఇల్లు ఉందనేఖి నెపంతో మంజూరి జాబితా నుంచి పక్కన పెట్టారు. ఈ తీరు పట్ల గ్రామస్తులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. చాడ పెంటమ్మ వయసులో ఓ పక్క జీర్ణ శరీరంతో, మరోపక్క కూలిన పెంకిటి ఇంట్లో బతుకు సాగిస్తుంది. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, తహసీల్దార్, పంచాయతీ అధికారులు స్పందించి ఈ వృద్ధ దళిత మహిళకు ఒక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆత్మగా పెనవేసుకున్న బంధం స్నేహం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఏదో ఒక సందర్భంలో మనసు గాయపడుతుంది. వృత్తిపరంగా పలు సందర్భాల్లో అవమానాలను ఎదుర్కోవడము సహజం. కుటుంబపరమైన సమస్యలతో కూడా ఇబ్బందులు పడుతుంటారు. ఈ క్రమంలో సర్ది చెప్పడంతో పాటు బాధలను మరిపించేందుకు ప్రయత్నించే వారే నిజమైన స్నేహితులు. బాధలో ఉన్న వారికి అండగా నిలబడి ధైర్యం చెప్పి ముందుకు సాగేలా చేయడం నిజమైన స్నేహితుడు లక్షణం. స్నేహమనేది ఆత్మగా పెనవేసుకున్న బంధం. అన్ని వేళల్లో నిస్వార్థంతో ఉండే అనురాగ బంధమే స్నేహం. అందుకే స్నేహమేరా జీవితం.. స్నేహం మేరా అని అన్నారు సినీ కవి. మనుషుల్లో మార్పులు వస్తున్నప్పటికీ స్నేహానికి ఉన్న విలువ మాత్రం తగ్గలేదు. మనుషుల్లో స్వార్థం పెరగడంతో వారు కలుషితమయ్యారే తప్ప స్నేహం మాత్రం అలాగే ఉంది. స్నేహం కల్మషం లేనిదని చెప్పవచ్చు. స్నేహము అవసరాలు తీర్చుకునేంత వరకే కాకుండా జీవితాంతం ఉండాలి. కష్టాల్లో ఉన్నప్పుడు తోడబుట్టిన వారు రాకపోయినప్పటికీ స్నేహితులు వచ్చి ఆదుకుంటారని విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. నేడు ప్రపంచంలో ఆపదలో ఉన్న వారిని స్నేహితులు ఆదుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. నేడు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రపంచ స్నేహితుల దినోత్సవం ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. గ్రామాల్లో స్నేహితులంతా ఒకచోట సమావేశమై గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. జీవితంలో స్నేహం ప్రాధాన్యతను తెలియజేశారు. ఫ్రెండ్షిప్ బాండ్లను కట్టుకున్నారు. స్నేహితుల సహకారంతో, ప్రోత్సాహంతో ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదిగిన వారు ఉన్నారు. స్నేహితుల సహకారాన్ని మర్చిపోకుండా జీవితాంతం గుర్తు పెట్టుకున్న వారు ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది ఉన్నారు. తాను ఈరోజు ఒక స్థాయిలో ఉన్నాను అంటే తల్లిదండ్రుల తర్వాత స్నేహితుడే అని గర్వంగా చెప్పుకుంటున్న వ్యక్తులు లేకపోలేదు. ఒకసారి ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే, పుస్తకాలను పఠిస్తే అర్థమవుతుంది. పురాణాలనుంచి స్నేహమనే బంధానికి ఉన్న విలువ చెప్పలేము. పురాణాల్లోని శ్రీకృష్ణుడు, శ్రీరాముడు, సుగ్రీవుడు, దుర్యోధనుడు, ఇంద్రుడు మొదలుకొని నేడు ఉన్న దేశాధినేతల వరకు ఎంతోమంది గొప్ప స్నేహితులు. స్నేహం గొప్పతనాన్ని ప్రపంచవ్యాప్తంగా తెలియజేస్తున్నారు. దేశాల మధ్య స్నేహభావాన్ని పెంపొందించుకొని అభివృద్ధికి కూడా బాటలు వేసుకుంటున్నారు. స్నేహపూర్వకమైన వాతావరణంతోనే విజయాలను సాధించవచ్చని ఆయా దేశాధినేతలు చెప్తున్నారు. నేటి సమాజంలో పలు కారణాలతో స్నేహితుల మధ్య చిచ్చు రగులుతుంది. స్వార్థము, ఆర్థికపరమైన, రాజకీయపరమైన తదితర కారణాలే స్నేహాన్ని విడదీస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి 2011 జూలై 30ని అంతర్జాతీయ స్నేహ దినోత్సవంగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు సమాజాల మధ్య పరస్పర అవగాహన సామరస్యము శాంతిని ప్రోత్సహించడమే దీని ఉద్దేశ్యం. అమెరికాలో 1950 సంవత్సరంలో ప్రారంభమైంది. హాల్ మార్క్ కార్డ్స్ వ్యవస్థాపకురాలు జాయిస్ హాల్ ప్రజలంతా ఒకరికొకరు కృతజ్ఞతలు చెప్పుకొని స్నేహాన్ని గుర్తు చేసుకుంటూ సరదాగా గడపాలని భావించారు. ఈ విధంగా స్నేహితుల దినోత్సవం వాడకలోకి వచ్చింది. వయస్సు, భాష, కులం తో సంబంధం లేకుండా హృదయాలతో ఏర్పడే సంబంధమే స్నేహం. ఫ్రెండ్షిప్ డే ఒక మంచి స్నేహితుడు. జీవితంలోని ఒత్తిడిని ఎలా తగ్గించగలడో కష్ట సమయాల్లో ఒక ఆశా కిరణంగా ఎలా మారగలడు సంతోషకరమైన క్షణాలను చిరస్మరణీయంగా ఎలా మారుస్తాడు గుర్తుచేస్తుంది. అన్ని బంధాలు దేవుడు ఇస్తే మనుషులు తనకు తానుగా ఏర్పాటు చేసుకునే బంధం స్నేహబంధం. ఫ్రెండ్షిప్ డే సందర్భంగా స్నేహితులు బహుమతులను ఇచ్చిపుచ్చుకున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కోదాడ, హుజూర్నగర్, సూర్యాపేట, నకిరేకల్, నల్లగొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ, మునుగోడు, భువనగిరి తదితర నియోజకవర్గాలలో పెద్ద ఎత్తున స్నేహితుల దినోత్సవం జరుపుకున్నారు. ఆలయాలలో ప్రత్యేక పూజలు చేపట్టారు. పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ప్రతి సంవత్సరం వేసవి సెలవుల్లో సమ్మేళనాన్ని నిర్వహించుకుంటున్నారు. స్నేహితులంతా ఒకచోట సమావేశమై గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్నారు. స్నేహితులలో ఎవరైనా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు ఉంటే వారిని ఆదుకునేందుకు సహకరిస్తున్నారు. స్వచ్ఛంద సంస్థలను ఏర్పాటు చేసి సామాజిక సేవా కార్యక్రమాలను కూడా చేపడు తున్నారు. చదువుకున్న పాఠశాలల అభివృద్ధికి సహకరిస్తున్నారు. మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ స్నేహితులకు అండగా ఉంటూ వారి అభివృద్ధికి తోడ్పడుతున్నారు. రానున్న రోజుల్లో స్నేహభావం మరింత పెంపొంది తోటి స్నేహితులకు అన్ని విధాలుగా సహకరించేలా స్నేహం ముందుకు సాగాలని ప్రతి ఒక్కరు అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ సందర్భంగా కోరుకుంటున్నారు.

## లారీ ఢీకొని ఇద్దరు మృతి

**(మొదటి పేజీ తరువాయి..)**





వివరాలిలా ఉన్నాయి .. జగదేపూర్ నుండి భువనగిరికి వస్తున్న లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో అతివేగంగా నడుపుతూ పట్టణ కేంద్రంలోని జగదేపూర్ చౌరస్తాలో నిలబడి ఉన్న వ్యక్తులను లారీ ఢీకొట్టడంతో జహీరాబాద్ జిల్లా పోతిరెడ్డిపాడు గ్రామానికి చెందిన చిలమామిడి రామకృష్ణ(35) చిలమామిడి సాయి కుమార్(22) మృతిచెందగా రామన్నపేట మండలం తుమ్మలగూడెం గ్రామానికి చెందిన భీమారి శివ సాయి కుమార్(33)కు తీవ్ర గాయాల విరగడంతో చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించి లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు.

# ప్రజల ఆర్థిక భద్రతకు బ్యాంకింగ్ సేవలు వినియోగించుకోవాలి!!

## పేదల ఆర్థిక భద్రతకు జన్ సురక్ష పథకాలు మేలు!! ఎస్‌బీఐ మేనేజింగ్ డైరెక్టర్ అమర రామమోహన్ రావు

*చిట్యాల రూరల్, ఆగస్టు 03, ప్రభాతవార్త*

:నగదు లేని ఆర్థిక వ్యవస్థ దిశగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు, ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అమర రామమోహన్ రావు పిలుపునిచ్చారు. జన్ సురక్ష పథకాలు పేదలు, తక్కువ ఆదాయవర్గాల ప్రజలకు భవిష్యత్తులో భరోసా కల్పించేలా రూపొందించబడినవని, అవగాహనతో సమాజంలో ఆర్థిక స్థిరత్వం తీసుకురావచ్చని స్పష్టం చేశారు. ఆదివారం నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో ఆర్థిక సేవల విభాగం (డీఎఫ్ఎస్), కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన్ సురక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) నిర్వహించిన "మెగా జన్ సురక్ష సంతృప్తి మరియు అవగాహన శిబిరం"లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ ప్రయోజనాలు అందించే ప్రధానమంత్రి జన్ ధన్ యోజన (పీఎంజేడీవై), ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీవై), ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పీఎంఎస్ బీవై), ప్రధానమంత్రి అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) లాంటి కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు డిజిటల్ చెల్లింపుల వినియోగంపై ప్రజలకు ఈ శిబిరంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అమర రామమోహన్ రావు మాట్లాడుతూ ˘ప్రభుత్వ





సంక్షేమ పథకాల లబ్ధి నేరుగా ప్రజలకు చేరాలన్న ఉద్దేశంతో జీరో బ్యాలెన్స్ ఖాతాలను కేంద్రం ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 50 కోట్లకు పైగా ఖాతాలు ప్రారంభించబడ్డాయని తెలిపారు. ఖాతాదారులు తమ కేవైసీ ప్రక్రియను ప్రతి పదేళ్లకొకసారి పూర్తి చేయడం, నామినీ నమోదు చేయడం, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వినియోగించడం ద్వారా మరింత భద్రత పొందవచ్చు అని వివరించారు. ఆర్థిక భద్రత సాధించాలంటే బ్యాంకింగ్ సేవలను విశ్వసించి వినియోగించాల్సిన అవసరముందని చెప్పారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ సహదేవన్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ ప్రజలకు బీమా, పెన్షన్ సౌకర్యాలను కల్పించడం ద్వారా సామాజిక భద్రతను అందించగలుగుతామని, ప్రమాదాలు, మరణాలు, వృద్ధాప్యం కారణంగా కలిగే ఆర్థిక ఇబ్బందుల నుంచి ప్రజలను కాపాడవచ్చని సూచించారు. స్వయం సహాయక బృందం సభ్యులు, క్షేత్రస్థాయి సిబ్బందిని ఆయన అభినందించారు. వ్యక్తిగత బ్యాంకు లింకేజీ ద్వారా మరింత ఆర్థిక సాధికారతకు దోహదపడేలా చేయాలని వారికి పిలుపునిచ్చారు. నల్గొండ డీఆర్డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఎస్‌బీఐ స్వయం సహాయక సంఘాలకు రూ. 20 లక్షల వరకు రుణాలు, వ్యక్తిగతంగా రూ. 10 లక్షల వరకు రుణాల సదుపాయాన్ని కల్పిస్తోందని తెలిపారు. దేశవ్యాప్తంగా రూ. 25 వేల కోట్ల రుణాలు మంజూరుతో పాటు తెలంగాణకు రూ. వెయ్యి కోట్లు విలువైన రుణాలు మంజూరు చేశారని వివరించారు. జిల్లాలో చాలామంది ఖాతాదారులు యాక్టివ్ కాకపోవడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రీ కేవైసీ ప్రమాదబీమా సౌకర్యంపై ప్రజలకు మరింత విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. ఈ శిబిరంలో 600 మందికి పైగా ఖాతాదారులు పాల్గొనగా పలువురు తమ అనుభవాలను పంచుకున్నారు. బ్యాంకు అధికారులు, సిబ్బంది అందిస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక సేవలను ప్రతి ఒక్కరికి చేరువ చేసేలా నిరంతరం కృషి చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు రవికుమార్ వర్మ, సతీష్ కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ బినోద్ కుమార్, డీజీఎం (ఏబీయూ) ప్రియవ్రత మిశ్రా, నల్గొండ ప్రాంతీయ మేనేజర్ కె. శివకృష్ణబాబు, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రామిక్, చిట్యాల ఎస్‌బీఐ మేనేజర్ సతీష్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### బెల్టు షాపుల్లో మద్యం, గుట్కాల పట్టివేత

*చౌటుప్పల్, ఆగస్టు 3 ప్రభాతవార్త*





చౌటుప్పల్ మండలంలో బెల్టు షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఇన్స్‌పెక్టర్ మన్మథకుమార్ హెచ్చరించారు. ఆదివారం మండల పరిధిలోని పలు కిరాణా షాపుల్లో పోలీసు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా నిల్వ చేసిన మద్యం, గుట్కాలను స్వాదీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాని కలిగించే పాన్ మసాలాలు, మద్యంను విక్రయిస్తే కటిన చర్యలు తప్పవన్నారు. పట్టుబడిన దానిలో ఐబి 180 ఎంఎల్ బాటిల్స్ 3, ఎంసి 180 ఎంఎల్ బాటిల్స్ 3, ఓసి బాటిల్స్ 4, కాయ్‌కాయ్ -10, కెఎఫ్ బీర్లు 14, మెన్షన్ హౌస్ 90 ఎంఎల్ బాటిల్స్ 1, గుట్కాలు ఉమ్రా గోబాకో-20 ప్యాకెట్లు, సాగర్ పాన్ మసాలా-96 ప్యాకెట్లు, స్వాగత్ తంబాకు 18 ప్యాకెట్లు, వమల్ పాన్ మసాలా 96 ప్యాకెట్లు, రాజు నివాస్ 15 ప్యాకెట్లు, హార్ట్ ప్రీమియం పాన్ మసాలా 42 ప్యాకెట్లు, హెచ్-5 68 ప్యాకెట్లు, రాజశ్రీ పాన్ మసాలా 9 ప్యాకెట్లు, శేఖర్ పాన్ మసాలా 17 ప్యాకెట్లు, కేపీ బ్లాక్ లేబుల్ తంబాకు 14 ప్యాకెట్లు, బహర్ హెరిటేజ్ పాన్ మసాలా 3 ప్యాకెట్లు, ఎస్ఆర్‌వన్ తంబాకు 94 ప్యాకెట్లు, ఆర్ఎస్01 తంబాకు 80 ప్యాకెట్లు, సాగర్ పాన్ మసాలా 96 ప్యాకెట్లు, విమల్ పాన్ మసాలా 8 ప్యాకెట్లు, రాజ్ నివాస్ 23 ప్యాకెట్లు, శేఖర్ పాన్ మసాలా 105 ప్యాకెట్లు, తంబాకు 26 ప్యాకెట్లు, ఎస్ఆర్101 తంబాకు 99 ప్యాకెట్లు, వన్ తంబాకు 121 ప్యాకెట్లు, వి1 తంబాకు బిగ్ 10 ప్యాకెట్లు, తంబాకు స్మాల్ 99 ప్యాకెట్లను స్వాదీనం చేసుకున్నారు.

# కళాకారులకు వేదిక లేదని వేధన

## ..కనుమరుగవుతున్న పల్లె కళల కన్నీటి గాధలు ...జీవితంకోసం పోరాడుతున్న కళాకారులు

*గట్టుప్పల్,3ఆగస్టు,ప్రభాతవార్త:*

జీవితంకోసం పోరాడుతున్న కళాకారులు వేదికలు మాయమైపోయి, అస్తిత్వత్వంతో తహతహతహలాడుతున్నారు. బుర్రకథలు మోగక,బతుకులు నిలవక జానపద కళాకారుల కలలు కుళ్లుతున్నాయి.కళలకు ఆధరణలేదు,కళాకారులకు భరోసాలేదు.ఒక్కచూపుతో అలరించినవారు నేడు ఆకలితో అలమటిస్తున్నారు. పల్లెకళలు మూలుగుతున్నాయి. కళాకారులు మౌనమవుతున్నారు.పల్లెసంస్కృతి కళల రథం.తెలంగాణ గ్రామాల్లో పండుగలన్నీ కళల నడకతో మొదలయ్యేవి.ఊరిచివర డప్పు వాయిద్యాలు మోగించుతూ,బుర్రకథ కళాకారులు పురాణ గాథలు వినిపించేవారు.యక్షగాన కళాకారులు వేషధారణలో ఊరి వీధులమద్య తిరుగుతూ పిల్లలనుంచి పెద్దలవరకు అందరినీ అలరిస్తూ హరికథలు చెప్పేవారు.దైవగాథల్లో తడిసిముద్దయి ప్రేక్షకులను మంత్రముగ్ధలను చేస్తారు.ఈ కళలు కేవలం వినోదంకోసం కాదు...అవి ప్రజల్లో నైతికతను,చరిత్ర పట్ల గౌరవాన్ని పరస్పర పెంచేవిగా,ఒకరి జీవితాన్ని స్పర్శించే శక్తికలిగిన కళలివి.ఒకప్పుడు పల్లెజీవితం కళతో ముడిపడిన జీవనశైలి.యక్షగానాలు, బుర్రకథలు,హరికథలు, డుప్పువాయిద్యాలు, గంగిరెద్దుల చిందులు,గొబ్బిల భజనలు, చిందుభాగవతాలు ఇవన్నీ గానకళలో ఓ భాగంగా పల్లె సంస్కృతికిపునాది.కానీ ఈ రోజుల్లో వీటిస్థానాన్ని మౌనం తీసుకున్నది.ఈ కళలు గందరగోళపు ప్రపంచంలో కనుమరుగవుతున్నాయి. మరింత బాధాకరం ఏమిటంటేట వీటివెనుక ఉన్న కళాకారుల జీవితాలే చీకట్లోకి తొలగిపోతున్నాయి.

### బుర్రకథలు కళాకారులు-వినోదంలో వినిపించే బాధ:

ఒకప్పుడు గ్రామంలో జాతర వస్తే ఊరంతా ఒక్కచోట చేరేది."బుర్రకథ, బుర్రకథ " అంటూ ఓ గొంతు వినిపించేది.వేషాలు వేసుకున్న బుర్రకథాకారుడు చెక్కబొమ్మ చేతపట్టుకుని పురాణ గాథలతో నవ్వులు,జ్ఞానం



నింపేవాడు.కానీ ఈ రోజుల్లో ఎవ్వరూ వినరని వేధన ఉంది.

నాకు పది కథలు వచ్చు,కానీ ఎవ్వరూ పిలవరు,ఒక్క జాతరలోనైనా అవకాశం వస్తే కుటుంబాన్ని పోషించగలిగేవాడిని, ఇప్పుపడెవ్వరో డిజెపెట్టి గోల చేస్తారు.మా కళ గళంచించేస్తున్నారు అంటూ ఆవేధన చెందుతున్నాడు ఓ బుర్రకథ కళాకారుడు.వేషధారణలో విలక్షణంగా కనిపించే యక్షగాన కళాకారులు ఒక రాత్రి నాటికి వంద పాత్రలు ధరించగలరు. మహాభారత, రామాయణ,ఇతిహాసాలను రూపురేఖలతో అద్భుతంగా ప్రజలముందుంచేవారు.ఇప్పుబు మాత్రం వారికి వేషాలకన్నా పని వేషాలే మిగిలాయి.ఊరికి పండుగంటే మా వేషధారణ ముందు పిల్లల ఫోటోలు తీయించేవారు. ఇప్పుడు వాళ్లకే కాస్ట్యూమ్స్‌లేవు,కేవలం ఇనాన్స్మగ్రామ్ ఫిల్టర్స్ అని దు:ఖిస్తున్నాడు యక్షగాన కళాకారుడు.

### డప్పు వాయిద్య కళాకారులు-మేగే శబ్ధంలేదు,మిగిలినది మౌనం:

డప్పు మోగితే ఊరంతా కళలో మునిగిపోయేది.పల్లె నాదానికి ప్రాణం అయినప్పుడు ఈ కళాకారుల పరిస్థితి ఇప్పుడు చాలా ధారుణంగా ఉంది.నా డప్పు నన్ను పోషించేది.ఇప్పుడు ఊరి పెళ్లిలకు డిజె బుక్ చేస్తున్నారు మా డప్పు మౌనమైపోయిందని అన్నాడు ఓ యువ డప్పు కళాకారుడు.

### గంగిరెద్దుల కళాకారులు- ఊరికి మేళాలు ఊదేవారు ...నేడు మేఘాలు కమ్మినదారులు

గంగిరెద్దుల కళాకారులు ఊరిచివర వరకూ వచ్చి మెల్లగా శుభాకాంక్షలు పలికేలా వేషధారణలో మెరిసిపోయేవారు.ఈ కళలో దేవుడి అనుకూలతను తీసుకురావాలన్న విశ్వాసం ఉంది కానీ ఇప్పుడు ప్రజల దృష్టిలో ఇది జడపనిగా మారిందిని,ఇప్పుడు మా బిడ్డలకు ఈ కళ చెబితే సిగ్గేస్తుందంటారని,ఇంతకంటే మా బతుకంత అవమానం అంటూ కన్నీళ చెప్పాడు గంగిరెద్దుల కళాకారుడు.

### జీవితంకోసం పోరాడుతున్న జానపద కళాకారులు:

ఇక ఆ కళ మిగిలిందా అన్న మాటే లేదు.ఇప్పుడు పంటసీజన్‌లో కూలీ చేస్తాం,కొడుకు మాత్రం ఫోన్ పట్టుకుని సీరియల్లు చూస్తుంటాడని జానపద కళాకారుడు అంటున్నాడు. పల్లెల్లో రాత్రుల్లో భజనలు ఉండేవి ఇప్పుడు డిజె మ్యూజిక్ వస్తోంది.మాగొంతు వినేవారులేరు అంటున్నారు.

### కళా జీవుల వెలితి- వేదికల కోసం ఆశలు

ఈ కళాకారులందరికీ ఒకే కోరిక.తమ కళకు గౌరవం,జీవనాధారం, నెలవారీ ఆదాయం,ఫించన్, పిల్లలకు చదువుకు స్కాలర్‌షిప్, గ్రామాల్లో వేదికలు ఇవే కావాలని కోరుకుంటున్నారు. ప్రభుత్వాలు కళల దినోత్స వాలు,జానపద ఉత్స వాలు,స్థానిక కళల సంరక్షణ ప్రణాళికలు రూపొందించాలి. ప్రజాప్రతినిధులు, కలెక్టర్‌లు వారికి కనీస జీవన మౌలిక సదుపాయాలు కల్పించాలి.

### ప్రజల బాధ్యత-కళను బ్రతికించే పదాలు

కళలు మన సంప్రదాయ శ్వాస.వాటిని నిర్లక్ష్యం చేయడంఅంటే మన మూలాల్ని మర్చిపోయినట్లే. ఊర్లలలో ఉన్న కళాకారులను గుర్తించి వారి ప్రతిభకు వేదిక కల్పించి,ప్రతి పండుగకు,జాతరకు స్కూల్ కార్యక్రమాలకు,ప్రభుత్వ సమావేశాలకు స్థానిక కళాకారులకు ప్రాధాన్యత ఇవ్వాలి.

### నేటి వాస్తవం-మౌనమవుతున్న గళాలు:

కాలం మారింది.టివి,మొబైల్ ఇంటర్నెట్ వచ్చాక





వినోదానికి కొత్త మార్గాలు వచ్చాయి. గ్రామీణ కళాకారుల జీవితం మాత్రం ఆ డిజిటల్ శబ్దాల్లో నెమ్మదిగా కరిగిపోయింది.

### అర్ధరాత్రి కలలు-కళాకారుల అబద్ధపు ఆశలు:

వీరిలో చాలామంది కళాకారులు చదువు లేకపోయినా కళలో జీవితాన్ని చూసినవారు తమ పిల్లలకు కళను నేర్పించాలనుకున్నా ఇపుడువారు సినిమాలు,టిక్‌టాక్, రీల్స్‌వైపు పరుగులు పెడుతున్నారు.వేదికలు, ప్రోత్సాహం, ఆదాయంలేక పెన్షన్ లేక కళాకారులు మానసికంగా, ఆర్థికంగా కుదేలవుతున్నారు.తిండికోసం వీధుల్లో పని చేసేవారయ్యారు.కళ కళగా మిగిలిపోకుండా భారం అయ్యింది.ప్రభుత్వం కళాకారులను గుర్తించాలి.వారికి నెలవారీ ఆదాయం,పింఛన్లు,నివాస స్థలాలు కల్పించాలి. నూతన కళా మండపాలు ఏర్పాటు చేసి గ్రామస్థాయిలో వేదికలు ఏర్పాటు చేయాలి.కళలు తిరిగి మోగాలి.డపున్ప మళ్లీ మోగాలి.ప్రతి కళావేదిక ఓ కళాకారుని ప్రాణవాయువు.కళనేకాదు గౌరవాన్ని పోషిస్తుంది కళ కళగా పునర్జీవించాలంటే ప్రభుత్వ ప్రోత్సాహం మాత్రమేకాదు. ప్రజల ఆధరణకూడా కావాలి.పల్లె మనిషి పల్లె గళం వినాలి.ఈకళలకు ముగిం పు పడదు మనం ము గిస్తేనే



తప్ప. ఒక్కో కళా జీవితం ఒక్కో గొంతు. వాటిని వినేవారుంటేనే అవి మళ్లీ మోగుతాయి. ప్రతి వేదిక ఒక జీవితం, గౌరవం, ఒక కళకు వెలుగు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పల్లె పల్లెకు బిజెపి

**అనంతగిరి ఆగష్టు 03 ప్రభాత వార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పల్లె పల్లెకు బిజెపి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో బీజేపీ అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్ అధ్యక్షతన ప్రభాస్ యోజన పల్లె పల్లెకు బిజెపి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ముఖ్య అతిధిగా బీజేపీ మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి హాజరై గ్రామంలోని 4 బూతులను పరిశీలించి మహిళా సంఘాలతో గ్రామస్థులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను వివరించారు. అనంతరం ఏర్పాటు చసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా గెలుపే లక్ష్యంగా



పనిచేయాలని, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని, ప్రతి కార్యకర్త నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పథకాలను గడపగడపకు వివరించాలన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తొందరలోనే పడిపోతుందని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రజలకు అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదాన్నారు. నరేంద్ర మోడీ ఇస్తున్న 3నెలల రేషన్ బియ్యంన్ని తమే ఇస్తున్నట్టు గొప్పలు చెప్పుకున్న ప్రజలు ఈ విషయాన్ని నమ్మడం లేదాన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కన్వీనర్ అక్కిరాజు యశ్వంత్, కోకన్వీనర్ మల్లెబోయిన వెంకటేష్ బాబు, మాజీ అసెంబ్లీ కన్వీనర్ నారాయణ, మాజీ కోకోనర్ బొలిశెట్టి కృష్ణయ్య, ఎంపీటీసీ ఇంచార్జ్ చిలుకూరు శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్లపల్లి వెంకట నరసయ్య, ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి రామారావు, నాలుగు భూత అధ్యక్షులు జిల్లా నరసింహారావు, అరుణ, నాగేంద్ర చారి, వెంకటేశ్వర్లు, గొర్రెపాటి పాపారావు

## పట్టణంలో ఘనంగా బోనాల పండుగ



**కోదాడ, ఆగస్టు 3, ప్రభాతవార్త:**

సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను పట్టణ వాసులు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా తరలి వెళ్లి పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ముత్యాలమ్మ తల్లి ఆలయల చుట్టూ ప్రదక్షిణాలు చేసి అమ్మవారికి నైవేద్యం, చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో వర్షాలు బాగా కురిసి చెరువుల నుండి పాడిపంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్



**మునగాల ఆగష్టు 3 ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల సేవలను గుర్తించి వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ సిఐటియు అనుబంధం మండల కమిటీ సమావేశం మామిడి వెంకన్న అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా సీఐటీయూ ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారుశుద్ధం, మంచినీటి సరఫరా, వీధిలైట్లు, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు తదితర పనులు వివిధ కేటగిరీల వారీగా పనిచేస్తూ అనారోగ్యానికి గురికాకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతు పంచాయతీ కార్మికులుగా సేవలందిస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని అన్నారు. జీవో నెంబర్ 51 ని సవరించాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కేతగిరీల వారీగా వేతనాలు పెంచాలని కారోబార్, బిల్ కలెక్టర్ల, ను స్పెషల్ స్టేటస్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి వెంకన్న, ఉపాధ్యక్షులు టి ముత్తయ్య, ఎం ముత్తయ్య, బి పరుశురాములు, ఎస్ నాగరాజు, జి ప్రసాద్, రఘు, నరసయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు



**కోదాడ, ఆగస్టు 3, ప్రభాతవార్త:**

ఆగస్టు నెల మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించుకున్నారు పలు స్వచ్ఛంద సంఘాలు రాజకీయ పక్షాలు తదితరాల ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఒకరికొకరు అభినందనలు తెలుపుకుంటూ సంతోషంగా జరుపుకున్నారు. 22 వార్డు లో రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ లో భాగంగా గాలి మరియు నీడను ఇచ్చే చెట్లు గొప్ప స్నేహితులంటూ మొక్కను నాటి, మొక్క కి ఫ్రెండ్ షిప్ బ్యాండ్ కట్టారు. ఈ ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ కోట మధు, బరపటి కోటేశ్వరరావు ,అడ్వకేట్ హనుమంత్ రాజు , శ్రీరామ్ నరసింహారావు , యూత్ టీమ్ శ్రీరామ్ రవికుమార్, రాచకొండ సత్యం, బొర్రా వంశీ నాని, బంగారు కరుణాకర్, మహ్మద్ ఆసిఫ్, గణపవరపు సాయి రాక్ స్టార్ యూత్ అధ్యక్షుడు నోముల దినేష్, సభ్యులు దీపక్, బాల సాయి, సిద్దు, సాయి, లక్ష్మణ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## రణభేరి సభకు తరలి వెళ్లిన ఆర్యవైశ్యులు.



**కోదాడ, ఆగస్టు 3, ప్రభాతవార్త:**

హైదరాబాదులో ఆదివారం జరిగే వైశ్య రాజకీయ రణభేరి సభకు పట్టణం నుంచి ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అన్ని ఎన్నికల్లో అన్ని పార్టీలు తమ జనాభా ప్రాతిపదికన తమకు అవకాశాలు కల్పించాలన్నారు. ఆర్యవైశ్యులకు ఏ పార్టీలో అవకాశం కల్పించిన అందరూ కలిసికట్టుగా ఉండి గెలిపించుకోవాలని సూచించారు. సామాజిక సేవా కార్యక్రమాలు, వ్యాపారాల్లో ముందున్న ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదిగినప్పుడే తగిన గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ విభాగం అధ్యక్షులు కుక్కడపు బాబు, ఉపాధ్యక్షులు బండారు శ్రీను, గరినే శ్రీధర్, ఓరుగంటి ప్రభాకర్, గురునాథం, గాదంశెట్టి శ్రీను, యాద సుధాకర్, పురుషోత్తం, పైడిమర్రి నారాయణరావు, వెంకటనారాయణ, వంగవీటి శ్రీను, పత్తి నరేందర్, నూనె నాగన్న, పైడిమర్రి సతీష్, వంగవీటి లోకేష్, నాగరాజు, చీదెళ్ల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. త




## ఆనందోత్సాహాల తో స్నేహితుల దినోత్సవం

**నడిగూడెం, ఆగష్టు 3, ప్రభాతవార్త:**

మండలంలో ఆదివారం స్నేహితుల దినోత్సవం ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. నడిగూడెం, బృందావనపురం, రామాపురం, తెల్లబెల్లి, శ్రీరంగాపురం, రత్నవరం, చాకిరాల తదితర గ్రామాలలో స్నేహితులు ఘనంగా స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునేవాడు స్నేహితుడని ఈ సందర్భంగా అన్నారు. స్నేహానికి మించినది మరొకటి ఈ లోకంలో లేదన్నారు. స్నేహానికి విలువ కట్టలేమన్నారు. స్నేహితుల సహకారంతో జీవితంలో ఎంతోమంది ఉన్నత స్థానాలకు ఎదిగారని ఈ క్రమంలో స్నేహము ప్రాధాన్యతను గుర్తించవచ్చు అన్నారు. ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్నేహితులంతా ఒకచోట సమావేశమై గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆదివారం కావడంతో స్వగ్రామాలకు చేరుకొని బాల్య స్నేహితులను సైతం కలుసుకొని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## మండలంలో ముమ్మరంగా వరి నాట్లు



**నడిగూడెం, ఆగష్టు 3, ప్రభాతవార్త:**

మండలంలో వానాకాలం సీజన్ లో భాగంగా వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. సాగర్ ఎడమ కాలవ నీరు విడుదల చేయడంతో నాట్లు వేసే కార్యక్రమం వేగవంతమైంది. ఎత్తిపోతల పథకాల కింద కూడా నాట్లు వేయడము ముమ్మరం చేశారు. ఆగస్టు 15 నాటికి నాట్లు వేసే ప్రక్రియ పూర్తిచేసే దిశగా పనులు సాగుతున్నాయి. వర్షాలు కురవడం సాగర్ ప్రాజెక్టు నిండడంతో జూలై మాసంలోనే నీరు విడుదల చేశారు. దీంతో ఎడమ కాలువ కింద మండల పరిధిలో రైతులు నాట్లు ముమ్మరంగా వేస్తున్నారు. కొందరు రైతులు వెదజల్లే పద్ధతిలో విత్తనాలను చల్లుతున్నారు. నడిగూడెం, రామాపురం, తెల్లబెల్లి, శ్రీరంగాపురం, సిరిపురం, రామచంద్రపురం, వల్లపురం తదితర గ్రామాలలో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. రైతు భరోసా కింద పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ కావడం, విత్తనాలు ఎరువులు అందజేయడంతో రైతులు నాట్లు వేసి వానాకాలం వ్యవసాయ పనులు ముగించే దిశగా చర్యలు చేపట్టారు. వ్యవసాయ బావులు, బోర్ల కింద నాట్లు వేయడం పూర్తయింది. చెరువులకు జలకళ సంతరించడంతో చెరువుల కింద కూడా నాట్లు వేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తీసుకొని రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నయ్యారు.

## భోజన పథక బకాయిలు చెల్లించాలి

**నడిగూడెం, ఆగష్టు 3, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథక ఏజెన్సీలకు బకాయి పడ్డ బిల్లులు వెంటనే చెల్లించాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. గత విద్యా సంవత్సరం మార్చి, ఏప్రిల్ మాసాలతో పాటు ఈ విద్యా సంవత్సరం జూన్, జూలై మాసాల భోజన పథక బిల్లులు చెల్లించాలన్నారు. నెలవారీగా ఇవ్వకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు బకాయి పడడంతో అప్పులు తెచ్చి భోజన పథకాన్ని నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పలుసార్లు అధికారులకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. ఆందోళనలు కూడా చేపట్టారు అన్నారు. నెలవారీగా బిల్లులు వస్తేనే భోజన పథకం నిర్వహించడం కష్టంగా ఉన్న తరుణంలో నెలల తరబడి బకాయి పడటంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. బిల్లులు చెల్లించాలని కోరారు.

# దుబ్బాక గ్రామంలో స్మశాన వాటికకు దారి తీయాలి

రామన్నపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త

దుబ్బాక గ్రామంలో స్మశాన వాటికకు దారి తీసి గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న సమస్యలపై సర్వే నిర్వహించి స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో పలు వార్డులను తిరిగి సమస్యలు అడిగి తెలుసుకుని మాట్లాడారు. గ్రామంలో స్మశాన వాటిక ప్రధాన రహదారి మూసుకుపోవడంతో దారి లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, గ్రామపంచాయతీ అధికారులు చొరవ చూపించి మట్టి పోయించి దారి తీయాలని అన్నారు. ఐదవ వార్డ్ లో డ్రైనేజీ మ్యాన్ హోల్స్ ధ్వంసమై ప్రమాదకరంగా మారాయని, రాత్రి వేళల్లో ప్రజలు ఓపెన్ డ్రైనేజీల్లో పడి ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మూతలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామం గుండా వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారి ప్రయాణాలకు ఇబ్బందిగా మారుతున్నాయని, వర్షం వస్తే చెరువును తలపిస్తున్నాయని ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వెంటనే నూతన రోడ్డు వేయాలని, నిర్మాణం చేసి నిరుపయోగంగా ఉన్న పశుమిత్ర భవనాన్ని ఉపయోగంలోకి తీసుకువచ్చి నిత్యం పశు వైద్య అధికారిని అందుబాటులో ఉంచాలని, సుందరయ్య కాలనీలో అండర్ డ్రైనేజీ సమస్య, మంచినీటి సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు. మండల



అధికారులు దుబ్బాక గ్రామాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ప్రజా సమస్యలు తెలుసుకొని సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో గ్రామస్తులతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు మేడి గణేష్, గ్రామ శాఖ కార్యదర్శి గుండాల ప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ గుండాల భిక్షం, సీనియర్ నాయకులు గట్టు నర్సింహ, గట్టు గోపయ్య, వేముల అశోక్, కంబాలపల్లి చంద్రశేఖర్, కంబాలపల్లి శ్రీశైలం , కంబాలపల్లి మత్యగిరి, గట్టు సుందర్, గట్టు మహేశ్ , గ్యార నవీన్, కొమ్ము పరమేష్ , కొమ్ము నరేష్, గట్టు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ

బీబీనగర్, ఆగస్టు 3 ప్రభాతవార్త



:మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన అరిగే సత్తయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులకు అదే గ్రామానికి చెందిన దివంగత గాయపాక లక్ష్మయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు పాల భాస్కర్ గాయపాక ఆదివారం నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెరుగు మల్లేష్ గౌడ్, అరిగే రామస్వామి, మెరుగు వెంకటేష్ గౌడ్, చారి, రాచమల్ల చిన్న, అరిగే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శమూర్తులను యువత ఆదర్శంగా తీసుకోవాలి



బొమ్మలరామారం జూలై 3 ప్రభాతవార్త:

ఆదర్శమూర్తులను యువత ఆదర్శంగా తీసుకోవాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తాళోజీ ఆచార్య అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం లోని హాజీపూర్ గ్రామంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నాగినేనిపల్లి మాజీ ఎంపీటీసీ పక్కీర్ రాజేందర్రెడ్డి సొంత నిధులతో డాక్టర్ బి అంబేద్కర్. స్వామి వివేకానంద విగ్రహాలను ప్రారంభించడానికి విచ్చేసిన ఆయన ప్రారంభం చేసి అనంతరం పకీర్ రాజేందర్రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ డాక్టర్ బి అంబేద్కర్ ను అవమానించింది కాంగ్రెస్ ప్రభుత్వమని కేంద్ర మంత్రిగా ఉండి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలు చూసి రాజీనామా చేసిన వ్యక్తి డాక్టర్ బి అంబేద్కర్ అని అలాంటి వ్యక్తిపై మరల ఎంపీగా పోటీ చేస్తే ఓడగొట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమని బిజెపి ఆధ్వర్యంలో డాక్టర్ బి అంబేద్కర్ను గెలిపించుకున్నామని ఆయన గుర్తు చేశారు అడుగడుగునా కాంగ్రెస్ అంబేద్కర్ అవమానించిన రాజ్యాంగ సృష్టికర్త నేటికీ ఆయన రచించిన రాజ్యాంగమే నడుస్తుందని అలాంటి మహనీయుని భారతరత్న ఇచ్చి గౌరవించింది కూడా బిజెపి అని ఆయన అన్నారు స్వామి వివేకానంద ప్రపంచానికి ఆదర్శమని ఆయన బ్రతికిన కాలం చిన్నదే అయిన భూ ప్రపంచం ఉన్నంతవరకు ఆయన యువతకు ఆదర్శమని. నేటి యువత గంజాయి మద్యానికి బానిస అయ్యారని అలాంటివారు వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు... హాజీపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల గేటు దగ్గర మహనీయుల విగ్రహాలు ఉండడం ద్వారా వచ్చి పోయేటప్పుడు విద్యార్థులు దాన్ని చూసి మార్గదర్శకులు తీసుకొని విద్యావంతులైతారని ఆయన అన్నారు. హాజీపూర్ గ్రామంలో నరరూప రాక్షసుడు అభం శుభం తెలియని మనిషా కల్పన శ్రావణిల అతి దారుణంగా చంపడంతో చంపిన వ్యక్తికి ఉరిశిక్ష పడే వరకు పోరాటం చేశామని వారి ఆత్మ బలిదానాలతో హాజీపూర్ గురించి నిర్మాణమైందని ఆయన అన్నారు 12 సంవత్సరాల క్రితం ఈ బ్రిడ్జి కోసం డాక్టర్ కాసం వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో పాదయాత్ర కూడా చేశారని ఆయన అన్నారు... బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వంలో లక్ష మంది యువకులు రాజకీయాలకు రావడానికి క్రమశిక్షణ గలిగిన యువకులను రాజకీయాల్లో రాణించడానికి లక్ష మందిని తయారు చేస్తున్నామని ఆయన అన్నారు గ్రామపంచాయతీలకు ఆయా రాష్ట్రాలు కేంద్రం ఇచ్చే 14 15 ఫైనాన్స్ డబ్బులను నేరుగా గ్రామపంచాయతీ ఖాతాలో వేస్తే గ్రామపంచాయతీ బాగుపడుతుందని. ఆ దృఢ సంకల్పంతో గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందుతాయని అది నరేంద్ర మోడీ కాలని ఆయన అన్నారు డాక్టర్ బి అంబేద్కర్ స్వామి వివేకానంద దేశం కోసం తమ జీవితాలను త్యాగం చేశారని చిన్న వయసులో స్వర్గస్తులైన దేశం ప్రపంచం వారి సేవలను గుర్తించిందని ఆయన అన్నారు. అలాంటి ఆదర్శమూర్తుల విగ్రహాలను పక్కీర్ రాజేందర్ రెడ్డి ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన ఆయన అన్నారు. తెలంగాణ హైయర్ ఎడ్యుకేషన్ సభ్యులు ప్రొఫెసర్ ఇటకాల పురుషోత్తం మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతో ప్రతి ఒక్కరూ వారి హక్కులను పొందుతున్నారని అలాంటివారు అంబేద్కర్ రచించిన కాన్స్టిట్యూషన్ ఆఫ్ లా ప్రతి ఒక్కరు చదవాలని సూచించారు. స్వామి వివేకానంద చిన్న వయసులో ప్రపంచానికి హిందూ ఇజం అంటే దాని ప్రాముఖ్యత అంటే తెలియజేసిన ఏకైక వ్యక్తిని అని అడిగారు. వారి విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూర్ అశోక్ గౌడ్. ఆలేరు నియోజకవర్గ బిజెపి నాయకులు పడాల శ్రీనివాస్ బిజెపి రాష్ట్ర నాయకులు పడమటి జగన్మోహన్ రెడ్డి ఎమ్మార్పీఎస్ నాయకులు చంద్రహాస్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వినోద్ నాయక్ మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి బిజెపి నాయకులు శంకర్ రవీందర్ రెడ్డి కురిమిళ్ళ ఈశ్వర్ గౌడ్ చీర గణేష్ మరియు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు....

## వైభవంగా బోనాల వేడుకలు

బీబీనగర్, ఆగస్టు 3 ప్రభాతవార్త

:తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బోనాలు మండల పరిధిలోని కొండమడుగు, జైనపల్లి, మహాదేవపురం గ్రామాల్లో ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. పోచమ్మ మంగళ్ళ మైసమ్మ, ఈదమ్మ, నల్ల పోచమ్మ ఆలయాలకు ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లో శ్రావణమాసం సందర్భంగా జరిగే బోనాల ఉత్సవాల సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో నైవేద్యాలను వండి బోనంతో గ్రామదేవతలకు ఊరేగింపుగా డప్పు చప్పుళ్ళ, శివసత్తుల పూనకాల మధ్య పురవీధుల గుండా ఆలయానికి చేరుకొని అమ్మవార్లకు ముక్కులు చెల్లించుకున్నారు. పిల్ల, జెల్లా, గొడ్డు, గోదాను చల్లగా చూడాలి తల్లి అంటూ మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో పలారబండి, తొట్టెల ఊరేగింపు కార్యక్రమాలను అంగరంగ వైభవ నిర్వహించారు.

## మోత్కూర్లో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు మంజూరు చేయాలి

మోత్కూర్ ఆగస్టు 3 ప్రభాతవార్త

మోత్కూర్ మండల కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు మంజూరు చేయాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్నాథ్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఆదివారం మోత్కూరు లో చిప్పలపల్లి మహేందర్ నాథ్ విలేకరులతో 1994 సంవత్సరంలో కోర్టు మంజూరు చేయడానికి బిల్డింగ్ మరి స్థలం పరిశీలించడం జరిగిందని గత ప్రభుత్వం మంజూరు కోసం ప్రపోజల్ చేసిన పెండింగ్లో ఉందని వెంటనే కోర్టును మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అడ్డగూడూరు మోత్కూరు గుండాల ఆత్మకూరు మండలాలకు రామన్నపేటకు వెళ్లాలంటే బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈ ప్రాంత ప్రజల కోసం సౌలభ్యం కోసం కోర్టు మంజూరు చేస్తే సౌకర్యంగా ఉంటుందని ఆయన కోరారు. గుండాల మండలం వారు కూడా ఆలేరు సివిల్ కోర్ట్ కిందికి పోవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన తెలిపారు. ఈ ప్రాంత సౌలభ్యం కోసం కోర్టు మంజూరు చేయాలని లా సెక్రటరీని కలవనున్నట్లు తెలిపారు.

## ప్రతి వ్యక్తికి స్నేహితుని తోడ్పాటు ఎంతో అవసరం

**• వలిగొండ ఆగస్టు 3 ప్రభాతవార్త:**

స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి స్థానిక ఆయన నివాసంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఒక్కరికి స్నేహితుడు ఎంతో అవసరమని, కుటుంబ సభ్యులు అందించని తోడ్పాటు స్నేహితుల అందిస్తారని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, నాయకులు బత్తిని సహదేవ్, నూతి రమేష్, ఊలిపే మల్లేశం, జక్క జంగారెడ్డి, కొండూరు భాస్కర్, కాసుల వెంకటేశం, కొండూరు ఆంజనేయులు, కొండూరు సాయి, చిలుకూరి సత్తిరెడ్డి, కొండూరు భాస్కర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## 30 ఏళ్ల అపూర్వ కలయిక

### పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

అడ్డగూడూరు, ఆగస్టు 03 ప్రభాత వార్త:

30ఏళ్ల తర్వాత అపూర్వ కలయికలో ఒక్కటైన స్నేహ బృందం మండలంలోని కోటమర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 199596 బ్యాచ్ పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఒకరినొకరు పలకరించుకుంటూ ఆనాటి బాల్యంలో వారు చేసిన అల్లర్లు ఎదుర్కొన్న సమస్యలు, జీవితంలో రాణిస్తున్న వ్యక్తిగతలను ఒకరికొకరు పలకరించుకొని నెమరు వేసుకున్నారు. జీవితంలో ఏ ఉన్నత స్థాయికి ఎదగాలన్న విద్యయే పునాది అని గుర్తించి ఆ విద్యను అందించిన ఆనాటి ఉపాధ్యాయులను సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు. తమతో చదువుకొని కొన్ని అనివార్య కారణాల చేత, ఆరోగ్యరీత్యా దూరమైన మిత్రులను గుర్తు చేసుకున్నారు

## రైతులకు 50 శాతం రాయితీపై వ్యవసాయ పరికరాలు

అడ్డగూడూరు, ఆగస్టు 03 ప్రభాతవార్త:

50శాతం రాయితీపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అందించే వ్యవసాయ పనిముట్లకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని పాండురంగచారి ఆదివారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. స్పియర్, పవర్ స్ప్రేయార్, విత్తనాలు, ఎరువులు వేసే యాత్రం, ట్రాక్టర్ తో నడిచే డిస్కోహాల్, కల్టివేటర్, రోటవేటర్, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్, బండ్ ఫార్మర్, గడ్డికట్టే యంత్రాలు అందుబాటులో కలవన్నారు. రైతులు తమ వ్యవసాయ పాసుబుక్, పాస్ ఫోటో, ఆధార్ జిరాక్స్ కాపీలతో, ట్రాక్టర్ పరికరాలు కావలిసిన రైతులు ఆర్ సి జతి చేసి ఈనెల 7వరకు పట్టణ కేంద్రంలోని రైతువేదికలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ఇది సేవా కార్యక్రమం ...రాజకీయాలతో సంబంధం లేదు...



*చండూరు రూరల్,3ఆగష్టు,ప్రభాతవార్త:*

చండూరు మండలంలో గల బంగారిగడ్డ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 6వ విడత ఉచిత కంటివైద్య శిభిరాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో పేదలకు కంటి సమస్యఅనేది ఉండకుండా చూస్తామని అన్నారు.ఇది సేవా కార్యక్రమమని,రాజకీయాలతో సంబంధంలేదని అన్నారు.రాబోయే కాలంలో మునుగోడులోనే కంటి ఆసుపత్రి నిర్మించి ప్రజలకు అందుబాటులో ఉచిత కంటిఆపరేషన్‌లు నిర్వహిస్తామని తెలిపారు.తుమ్మిడిహట్టివద్ద నీరు లభ్యత ఉన్నా కూడా కాదని మేడిగడ్డవద్ద నిర్మించారని,కాళేశ్వరంలో డిజైన్‌లోపం,అశ్రద్ధ,నిర్లక్ష్యం,అవినీతి చోటు చేసుకుందని,కారకులు ఎంతటివారైనా సరే ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని సూచించారు.ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి లక్షల కోట్ల అప్పులుచేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినవారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. గొర్రెలస్కాం, లిక్కర్‌మాఫియా,గ్రానైట్ ,ఇసుక,భూ మాఫియాలకు పాల్పడినవారిని ఎంతటివారినైనా శిక్షించాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం,మార్కెట్ కమిటీచైర్మన్ దోటి నారాయణ,వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి,మాజీ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పల్లె వెంకన్న,ఎండి సుజావుద్దీన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భూతరాజు ఆంజనేయులు,తలారి నరసింహ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దోటి వెంకటేష్‌యాదవ్,డా.కోడి శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు,బోయపల్లి రాములు,బొడ్డు ముత్తయ్య,ఇరిగి రాజు,సుంకరి శివ,బోయపల్లి సైదులు,కడారి లక్ష్మయ్యయాదవ్,బొమ్మరబోయిన సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## కల్లు దుకాణాల ఎత్తివేత ఆలోచన సిగ్గుచేటు..

*మర్రిగూడ,3ఆగష్టు,ప్రభాతవార్త:*

ఔటర్ రింగ్‌రోడ్డు పరిధిలో కల్లును విక్రయించకుండా నిషేధించడానికి ఆలోచన చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటని గౌడసంఘం రాష్ట్ర నాయకులు,మర్రిగూడ మాజీ ఎంపిపి,బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు అనంత రాజుగౌడ్ విమర్శించారు.ఆదివారం గౌడసంఘం మండల అధ్యక్షులు పందుల రాములుగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కల్లు కల్తీఅవుతుంటూ ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకుండా ఉన్నారని,కల్తీకాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై,ఎక్సైజ్ అధికారులపై ఉందని అన్నారు.కొంతమంది కల్తీకల్లు తయారు చేసి విక్రయించి అమాయక ప్రజల ప్రాణాలను బలితీసుకుంటున్న వ్యక్తులను పట్టుకుని శిక్షించడంలో,ప్రభుత్వం వారిని కట్టడి చేయడంలో విఫలమై,ఔటర్ రింగ్‌రోడ్డు పరిధిలో కల్లును విక్రయించకుండా నిషేధించాలని ఆలోచన చేయడం ప్రభుత్వానికి సిగ్గు చేటని విమర్శించారు.కల్లు దుకాణాలపై నిఘా పెట్టాల్సిన అధికారులు నిద్రావస్థలో కూరుకుపోవడం కల్తీ కల్లు తాగి కూకట్‌పల్లిలో పదిమంది మరణానికి కారణమని ఆవేదన వ్యక్తం చేశారు.ఔటర్ రింగ్‌రోడ్డు పరిధిలో కల్లు దుకాణాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారి కుటుంబాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని,లేనిఎడల గౌడ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలు పార్టీల గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తు చేసుకోవాలి

*అనంతగిరి ఆగష్టు 03 ప్రభాత వార్త:*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకుడు వంగవీటి శ్రీనివాసరావు తెలిపారు. ఎన్ఎఫ్బిఎస్ పథకము క్రింద దరఖాస్తు చేసుకునే వారు 18నుండి 59 లోపు వయస్సు కలిగి ఉండి 04 తారీఖు డిసెంబర్ 2017 తర్వాత భర్త మరణించిన స్త్రీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 20 వేల నగదు జమచేస్తారని తెలిపారు.అర్హులైన వారు లబ్ది పొందాలి అనుకుంటే,ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్,కులం సర్టిఫికెట్స్ భర్త మరణ ధ్రువీకరణ పత్రం,ఆధార్ కార్డు,రేషన్ కార్డు,బ్యాంకు అకౌంట్ జిరాక్స్,ఏపీఎం వద్దనుండి ఎన్ఎసి నోటరీ,పాస్ ఫోటోలను స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో జతపరచి ధరఖాస్తును ఇవ్వాలని వంగవీటి శ్రీనివాసరావు అన్నారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై సూర్యాపేట జిల్లా కలెక్టర్ స్పందించి అన్ని మండలాల తాసిల్దారులకు ఉత్తర్వులు జారీ చేయాలని ఈ సందర్భంగా కోరారు

## శిశువుకు తల్లిపాలే.. అమృతం



*చిట్యాల రూరల్, ఆగష్టు 03, ప్రభాతవార్త :*

అప్పుడే జన్మించిన శిశువుకు తల్లిపాలు అమృతంతో సమానం. అవి బిడ్డకు ఆరోగ్యంతో పాటు రోగ నిరోధక శక్తిని, శరీర, మానసిక ఎదుగుదలకు తోడ్పడతాయి. మొదటి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా సిఫార్సు చేసింది. ఇంత ఆవశ్యకత ఉన్న తల్లిపాలు ఉరుకుల, పరుగుల జీవనంలో బిడ్డకు అందడం లేదు. పాశ్చాత్య పోకడలకు పోయి స్వచ్ఛమైన అమ్మపాలను కొందరు ఆవిరి చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులకు అడ్డుకట్ట వేసేందుకు ఈనెల 1న ప్రారంభమైన వారోత్సవాలలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతను వివరించేందుకు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, వైద్య సిబ్బంది కలసి విస్తృత ప్రచారం చేస్తోంది. ఈఏడాది ఖితల్లి పాలకు ప్రాధాన్యం ఇవ్వండి... అందుకోసం స్థిరమైన మద్దతు వ్యవస్థలను నిర్మించండిఖి అనే నినాదంతో వారోత్సవాలు నిర్వహిస్తు అవగాహన కల్పిస్తున్నారు.

### ముర్రుపాలతో ప్రయోజనాలు..

శిశువు పుట్టిన గంటలోపే ముర్రుపాలు తాగించాలి. దీనివల్ల శిశువు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ప్రతి వంద మిల్లీ లీటర్ల తల్లి పాలల్లో ప్రోటీన్లు 1.1 గ్రాముల, కొవ్వు 4. 2 గ్రాముల, లాక్టోస్ 7 గ్రాములతో పాటు సోడియం, కాల్షియం ఫాస్పరస్, కార్బోహైడ్రేడ్లుంటాయి.

!! డయేరియా, శ్వాసకోశ వ్యాధులు, పచ్చకామెర్లు, అంటు వ్యాధుల నుంచి కాపాడతాయి. విటమిన్ ఏ, కే ఎక్కువగా ఉంటాయి.

!! పుట్టిన గంట నుంచి మూడు రోజులపాటు లభించే ఈ పాలతో పాటు ఆరు నెలల వరకు తల్లిపాలు తాగిన వారిలో రోగ నిరోధక శక్తి పెరిగి, పిల్లలు చురుగ్గా ఉంటారని ఓ సర్వేలో వెల్లడైంది.

!! బిడ్డలకు పాలిచ్చే తల్లులు కాన్పు అనంతరం గర్భాశయం సాధారణ స్థితికి రావడంతో రక్తస్రావం తగ్గుతుంది.

!! అండాశయం, రొమ్ము సంబంధ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి. తరచూ పాలివ్వడం వల్ల రొమ్ములు గడ్డలు కట్టవు. స్థూలకాయం ఏర్పడటం తగ్గుతుంది. ప్రజల్లో అవగాహన కల్పించడం కోసమే ప్రభుత్వం వారోత్సవాలను నిర్వహించడం జరుగుతోందని ఐసీడీఎస్ అధికారులు చెబుతున్నారు.

### విశేషమైన పోషకాలు...

తల్లిపాలలో ప్రొటీన్లు, కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, ఖనిజాలు సమతుల్యంగా ఉంటాయి. ఈ పాలలోని యాంటీబాడీస్ శిశువులను సంక్రమణలు, అలెర్జీలు ఇతర రోగాల నుంచి రక్షి స్తాయి. శిశువుకు సులభంగా జీర్ణమవుతాయి. పాల్విడం వల్ల తల్లి, బిడ్డ భావోద్వేగ బంధం బలోపేతం అవుతుంది. ఈ పాలు బిడ్డకు లాభం చేకూర్చినట్లుగానే తల్లికి అనేక ప్రయోజనాలు కలిగిస్తాయి.

## చండూరు ముదిరాజ్‌ల సమావేశం



*చండూరు,3ఆగష్టు,ప్రభాతవార్త:*

చండూరు ముదిరాజ్‌ల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు.సమావేశంలో ముదిరాజ్ సంఘం,యూత్ సంఘాలకు ఎన్నిక నిర్వహించారు.చండూరు మున్సిపల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా కారింగు యాదయ్య,ప్రధాన కార్యదర్శిగా గండూరి నగేష్,ఉపాధ్యక్షుడగా బొమ్మకంటి మల్లేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదేవిదంగా యూత్ అధ్యక్షునిగా సంగెపు వినయ్,ప్రధాన కార్యదర్శిగా సోమ రవికుమార్,ఉపాధ్యక్షుడుగా గండూరి శివను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ముదిరాజ్‌ల కుల దైవం పెద్దమ్మతల్లి గుడి నిర్మాణకమిటీ అధ్యక్షుడిగా నక్కపోతు సురేష్,ప్రధాన కార్యదర్శిగా దొంతరబోయిన మహేష్,

కోశాధికారిగా బొమ్మరగొని సైదులును ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ఈ కార్యక్రమంలో గండూరి జనార్ధన్,గంట యాదయ్య,కారింగు వెంకన్న,అంజయ్య,సంగేపు రామ్,తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ నేత యాదయ్యకు ఘన నివాళి



*ఘట్టుప్పల్, ఆగస్టు 3 (ప్రభాతవార్త):*

గట్టుప్పల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ మాజీ అధ్యక్షులు శ్రీ భీమగోని యాదయ్య పరమపదించారు. ఈ సందర్భంగా ఆయన భౌతికదేహానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే శ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.యాదయ్య కుటుంబాన్ని పరామర్శించిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చండూర్ మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం , ఇతర బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, గట్టుప్పల్ మాజీ సర్పంచ్ పోరెడ్డి ముత్యా రెడ్డి, బిఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమరేష్ కుమ్మార్‌కు హర్షధర్మ సేవారత్న అవార్డు



*(గట్టుప్పల్ ప్రభాతవార్త:*

రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం ముదివేన్ గ్రామానికి చెందిన యువకుడు అర్థం అమరేష్ కుమార్ కు హర్షధర్మ సేవారత్న అవార్డు లభించింది. లలితకళ సమైక్య సేవా సంస్కృతిక సంస్థ త్యాగరాయ గాన సభ చిక్కడపల్లిలో నిర్వహించిన వేడుకలో ఈ అవార్డును అందుకున్నారు.అమరేష్ అందిస్తున్న సేవలను గుర్తించి అవార్డు కమిటీ ఈ గౌరవాన్ని అందజేసింది.ఆయన సేవలను ప్రశంసిస్తూ గ్రామస్థులు, స్థానిక నాయకులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన రిపోర్టర్ సిద్ధగోని మహేష్ అర్థం అమరేష్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్పందించిన అమరేష్ కుమార్ మాట్లాడుతూ, “ఈ అవార్డు నాకు పెద్ద గౌరవం. ఈ గుర్తింపు నాకు మరింత బాధ్యతను కలిగించింది. మా గ్రామానికి పేరు తీసుకురావడమే నా ధ్యేయం“ అని తెలిపారు.ఈ వేడుకలో పలువురు గ్రామ ప్రముఖులు, యువత, నాయకులు పాల్గొని అమరేష్‌ను అభినందించారు.

## గీత కార్మికుడు యాదయ్యకు నివాళి

*గట్టుప్పల్, ఆగస్టు 3 (ప్రభాతవార్త):*

అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన గీత కార్మిక సంఘం నాయకుడు, బిఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు భీమగాని యాదయ్య స్థానికంగా పలువురు నాయకులు, సంఘ ప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం టౌన్ కార్యదర్శి కర్నాటి సుధాకర్ మాట్లాడుతూ, “యాదయ్య గ్రామ అభివృద్ధి కోసం, కార్మికుల హక్కుల కోసం నిరంతరంగా పోరాడారు. ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయి“ అని అన్నారు.యాదయ్య గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు, వారికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు ముస్కు బుచ్చిరెడ్డి, గీత కార్మిక సంఘం నాయకుడు పెదగాని నరసింహ, కెవిపిఎస్ నాయకులు ఖమ్మం రాములు, వడ్డేపల్లి లక్ష్మయ్య, టీఆర్ఎస్ నాయకులు బిపిఎల్ గౌడ్, మోదుగు సత్తిరెడ్డి తదితరులు పాల్గొని పూలమాలలు సమర్పించి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

## నూకల వెంకట్ నారాయణ రెడ్డి

*చిట్యాల రూరల్, ఆగస్టు 03, ప్రభాతవార్త*

:కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నూకల వెంకట్ నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామంలో నిర్వహించిన ఇంటింటికి బీజేపీ ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా గ్రామంలోని జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గత పదకొండేళ్లుగా ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు



సంబంధించిన ప్రచార కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి రహిత సుపరిపాలనే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని, ఆయన నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో గణనీయమైన ప్రగతి చాటుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు అధిక నిధులు మంజూరు చేసిన ఘనత కూడా నరేంద్ర మోడీదన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని ఆరు గ్యారెంటీలు, 420 హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతంలోని సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు, పల్లెప్రకృతి వనం, వైకుంఠదామం తదితర అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరిగాయని గుర్తుచేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పీకే వెంకన్న, ప్రధానకార్యదర్శులు వున్న విష్ణు, గరిషె నరేష్, నాయకులు పీకే మహేష్, గంట మల్లేష్, శివకోటి ప్రవీణ్, ఆకుల వెంకన్న, నీల నరసింహ, మైళ్ల పరమేష్, బత్తుల ప్రభాకర్, పెద్దబోయిన అశోక్, మల్లెబోయిన సతీష్, పీకే నరేష్, పీకే యాదయ్య, పీకే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలల్లోనే వ్యాధి నిరోధక శక్తి!!

*చిట్యాల రూరల్, ఆగస్టు 03, ప్రభాతవార్త*

:తల్లిపాలల్లోనే వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని వెలిమినేడు పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఉబ్బు నర్సింహ అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా చిట్యాల మండలంలోని పేరేపల్లి, పిట్టంపల్లి, బొంగోనిచెర్వు, ఏపూర్, ఆరెగూడెం గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలలో తల్లులు, గర్భిణిలకు అవగాహన కల్పించారు. పేరేపల్లి, బొంగోని చెర్వులో జరిగిన కార్యక్రమాలలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు తప్పనిసరిగా తాగించాలని, అప్పుడే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. శిశువుకు మాంసకృత్తులు, కొవ్వులు, పిండి పదార్థాలు, ద్రవాలన్నీ తల్లి ముర్రుపాల ద్వారానే అందుతాయని తెలిపారు.



మొదటి ఆరు నెలలు తల్లిపాలే బిడ్డకు అమృతాహారంగా ఉపయోగపడతాయని, శిశువులో వ్యాధి నిరోధక శక్తి పెరిగి వ్యాధులు తక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని, ఈపాలు అమృతంతో సమానం అని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను బాలింతలు గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ టీచర్లు కోరారు. అంగన్వాడీ ద్వారా ప్రభుత్వం అందించే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను వివిధ ఆకృతులలో ప్రదర్శించారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాలలో పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైద్యురాలు పి.లక్ష్మీ ్మ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు సింగిరెడ్డి పరమేశ్వరి, నీల సైదమ్మ, యాదమ్మ, ధనలక్ష్మి ్మ, హంసమ్మ, నవనీత, కవిత, పద్మ, ఏఎన్ఎంలు సరస్వతి, సాయివాణి, పార్వతి, అండాలు, శాంతి, మల్లమ్మ, పంచాయతీ కార్యదర్శులు మల్లేష్, అహల్య ప్రధానోపాధ్యాయులు పంతంగి కరుణాకర్ గౌడ్, చెరుకు పాండు, ఉపాధ్యాయులు జయంతి మాల, అరుణ, లావణ్య, చేపూరి దయాకర్, సత్యపాల్, ఆశా కార్యకర్తలు ఆమని, స్వప్న, జ్యోతి, యాదమ్మ, వాణి, చంద్రకళ, అరుణ, స్వాతి, ఆయాలు గంగదేవమ్మ, ముత్తమ్మ, జ్యోతి

## రేణుక ఎల్లమ్మ దర్శనానికి ఒక్కరోజు ఆటో సౌకర్యం

*ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 3*



శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం శ్రావణ మంగళవారం రోజు ఉదయం 6:30 నుండి సాయంకాలం 6 గంటల వరకు భక్తులకు ఉచిత ఆటో సౌకర్యము ఉన్నది రేణుక ఎల్లమ్మ దేవాలయానికి వచ్చిన భక్తులని వారి వారి బజారుకు దగ్గరలో ఉచితంగా వాహన సౌకర్యం ఉంటుంది కాళికామాత వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మదేవర రవిశంకర్, డి కొండ ప్రకాష్ కొండేటి శ్రీనివాస్ మార్తా నాగయ్య వేణుమాధవ్ అంబేద్కర్ దాసరి రామచంద్రయ్య ఉయ్యాల శ్రీను కనకయ్య ఊరు శ్రీనివాస్ సంపత్ , విశ్వహిందూ పరిషత్ మాతృ శక్తి భజన బృందం ఆధ్వర్యంలో ఉచిత ఆటో సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది భక్తులు ఉపయోగించగలరని మనవి.

## దాతృత్వం చాటుకున్న చిననాటి మిత్రులు

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త*

చిన్ననాటి మిత్రుడికి తమవంతు ఆర్థిక సహాయం చేసి అదుకోవాలన్న లక్ష్యంతో మేమున్నామంటూ జనగాం గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. జనగాం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2000 పదో తరగతి పూర్వ విద్యార్థి అయిన సయ్యద్ హుస్సేన్ ఇటీవల మృతి చెందాడు. నాటి పూర్వ విద్యార్థులు తమవంతు సహాయంగా సమకూర్చిన రూ.30 వేల నగదును మృతుని కుటుంబానికి అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.

## బిసిలను చైతన్యం చేయడమే లక్ష్యంగా మన ఆలోచన సాధన సమితి లక్ష్యం



*చౌటుప్పల్, ఆగస్టు 3 ప్రభాతవార్త*

బిసిలను చైతన్యం చేయడమే లక్ష్యంగా మన ఆలోచన సాధన సమితి లక్ష్యమని సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోద మల్లికార్జున్‌గౌడ్ అన్నారు. మునుగోడు నియోజవకర్గంలోని చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం, గట్టుప్పల్, మునుగోడు మండలాల్లో ఆదివారం బిసిలను చూతన్యవంతులను చేయడం కోసం రెండో విడత జెండావిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కటకం నర్సింగరావు ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన బిసిలను సంఘటితం చేస్తూ అధికారమే లక్ష్యంగా నిర్వహించే ఉద్యమాలకు సమాయత్తదం చేయడం జరుగుతుందన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా బిసిలు సంఘటితంగా ముందుకు రావాలన్నారు. ఈ కార్యర్కమంలో బిసి సంఘం నాయకులు సుర్వి యాదయ్యగౌడ్, బాతరాజు యాదగిరి, కోడెం రాములు, కొయ్యడ సురేష్, జెల్లా లక్ష్మీనారాయణ, ఉప్పల వెంకటేవం, శికిలమెట్ల ప్రభాకర్, కొప్పు రామకృష్ణ, బైకని నరేందర్, రాసమల్ల సంపత్, సంజయ్, బద్దం సాయికిరణ్ తదితరులున్నారు.




## ఫీల్డ్ అసిస్టెంట్ల పట్ల ప్రభుత్వం నిర్ణయం హర్షణీయం!! నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షుడు మర్రి రమేష్

*చిట్యాల రూరల్, ఆగస్టు 03, ప్రభాతవార్త :*



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ ఈజీఎస్) లో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల పట్ల తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న సానుకూల నిర్ణయాలపై ఆ సంఘం నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షుడు మర్రి రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో అమలైన సర్క్యులర్ నెం. 4779 రద్దు చేయాలని అధికారులకు సూచిం చడంతో, అన్యాయంగా తొలగించిన అసిస్టెంట్లకు తిరిగి న్యాయం జరగనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు గ్రూప్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ కల్పిస్తామని, హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించడం, బదిలీలకు అనుమతి, వ్యత్యాసం లేకుండా అందరికీ సమాన జీతాలు ఇవ్వాలని సూచించడం ఆనందదాయకమన్నారు. విధి నిర్వహణలో మృతిచెందిన వారికి ఎక్స్‌గ్రేషియా రూ. 2 లక్షల నుంచి రూ. 10లక్షల వరకు పెంపు, ఉపాధి కూలీల హాజరు నమోదు కోసం ట్యాబ్‌లు లేదా మొబైల్ ఫోన్ల మంజూరు, ఫిక్స్‌డ్ టెన్యూర్ ఎంప్లాయి (ఎఫ్టీఈ) గుర్తింపు వంటి అంశాలు మంత్రివర్గ స్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన డాక్టర్ సంజీవరెడ్డి, ఎర్రగాని నాగన్న గౌడ్ తదితరుల సేవలను ప్రశంసించారు. ప్రజల పక్షాన నిలబడి శ్రమజీవుల సమస్యలపై తీర్మానాలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలకు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

## ఇల్లెందుల సంతోష్ కు ఫార్మసీలో డాక్టరేట్

*కట్టంగూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త,*



కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన ఇల్లెందుల సంతోష్ కు జైపూర్ లోని శ్యామ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ శైలేష్ శర్మ పర్యవేక్షణలో వైరస్, క్యాన్సర్ నిరోధక ఔషధాల నిర్ధారణ పై చేసిన పరిశోధనకు డాక్టరేట్ దక్కింది. సంతోష్ తన ప్రాథమిక విద్య కట్టంగూర్ మండల కేంద్రంలో పూర్తి చేశాడు. ప్రస్తుతం హైదరాబాదులోని ప్రముఖ ఫార్మసీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. సంతోష్ కు డాక్టరేట్ రావడం పట్ల కళాశాల యాజమాన్యం, బంధు మిత్రులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

## బిజెపితోనే గ్రామీణ వికాసం సాధ్యం



*కట్టంగూర్,ఆగస్టు 3, ప్రభాతవార్త,*

గామీణ వికాసం బీజేపీతోనే సాధ్యమవుతుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నీలం నాగరాజు గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్, కట్టంగూర్ మండలం ప్రధాన కార్యదర్శి బసవోజు వినోద్, ఐతగోని శివగౌడ్, ఉపాధ్యక్షులు చెరుకు నాగరాజు, బూత్ అధ్యక్షులు అంతటి రాజు, సుంకరబోయిన నవీన్, బిజెపి కార్యకర్తలు, పాల్గొన్నారు.

# రాజ్యాంగం పరిరక్షణ కోసం న్యాయవాదులు నడు బిగించాలి

## పాశం నరేష్ రెడ్డి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి

. ఆగస్టు 3 ప్రభాతవార్త తిప్పర్తి




ఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్ లో ఆల్ ఇండియా కాంగ్రెస్ లీగల్ సెల్ సమ్మేళనం నిర్వహించారు. రాజ్యాంగము సవాళ్ల అభిప్రాయాలు, పరిష్కార మార్గాలు అంశంపై ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు అభిషేక్ మను సింఘ్వీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి వేలాది మంది న్యాయవాదులు పాల్గొన్నారు. అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా తదితర కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు పాల్గొని ప్రసంగించారు.ఇటీవల కాలంలో భారత రాజ్యాంగం పలు సవాళ్లను ఎదుర్కొంటున్నది. సవాళ్లను అధిగమించడానికి పరిష్కార మార్గాలు ఏమిటి అనే విషయంలో, న్యాయవాద సమాజం విస్తృతంగా చర్చించాలని అన్నారు. కొన్ని శక్తులు రాజ్యాంగాన్ని బలహీన పరచాలని ప్రయత్నిస్తున్న సమయంలో ఇలాంటి సదస్సు నిర్వహించడం అభినందనీయం అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపొందించబడిన రాజ్యాంగం వల్లనే మన దేశం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం గా వర్ధిల్లుతున్నదని అన్నారు. సవాళ్లను అధిగమించి పరిష్కార మార్గాలు అన్వేషించినప్పుడు మాత్రమే మన రాజ్యాంగాన్ని భవిష్యత్తు తరాలకు భద్రంగా అందించగలుగుతామని అన్నారు. స్వేచ్ఛ, స్వాతంత్రం, హక్కులు ప్రతి ఒక్కరికీ దక్కడం లో న్యాయవాదులు నిరంతరం కృషి చేస్తున్నారని అభినందించారు. దేశవ్యాప్తంగా ఇలాంటి సదస్సులు నిర్వహించి రాజ్యాంగం పట్ల అందరికీ అవగాహన కల్పించాలని న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు. వేలాదిమంది పాల్గొన్న ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్రం నుండి తెలంగాణ కాంగ్రెస్ లీడర్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో వందలాది మంది న్యాయవాదులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

పెద్దవూరఆగస్టు 3 ప్రభాతవార్త



మండల కేంద్రములోని, రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ నందు ఈద సైదులు (డైమండ్)కవిత ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులు రమ్య శ్రీ, తేజ శ్రీ, రామ్ చరణ్ లను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆశీర్వదించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి, తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, ఈద డైమండ్ బ్రదర్స్,రవీందర్ రెడ్డి, ఉదయ్, మేకల అనిల్, ఈద వెంకటేష్, కర్నాటి వినోద్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,షేక్ ముస్తాఫా, కొడుమూరు వెంకటరెడ్డి, చామల మధుసూదన్ రెడ్డి, షేక్ అబ్దుల్ కరీం, గజ్జల శివారెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, పోలోజు రమేష్ చారి, పాశం శ్రీనివాస రెడ్డి, పెద్దవూర యూత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం

పెద్దవూర ఆగస్టు 3 ప్రభాతవార్త

గత రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు జటా వత్ రవి నాయక్, మాజీ ఎంపీపీ సలహాదారుడు చెన్ను సుందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నిమ్మ నాయక్ తండ గ్రామపంచాయతీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు శ్రీకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ లీడర్లకే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నారని, ఇండ్లు లేని నిరు పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు ఇండ్లు ఇవ్వడం సిగ్గుచేటు అని అన్నారు. మండలంలో ఎక్కడిలేని విధంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఇబ్బందులకు గురి చేసి అక్రమ కేసులు బనయిస్తున్నారని వారి అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ నాయకత్వంలో ఇవన్నీ ఎదుర్కొని నిలబడే గల సత్తా బి ఆర్ఎస్ పార్టీ నాయకులకు ఉందని, రాబోయేది బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమని పేద ప్రజలకు న్యాయం జరగాలంటే రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో నాగార్జునసాగర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే



నోముల భగత్ తోనే సాధ్యమన్నారు. ప్రభుత్వాన్ని సాగనంపే రోజులు దగ్గరపడ్డాయి అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతిని ధి పొదిళ్ల శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ రవి నాయక్ యువత అధ్యక్షుడు సైదులు యాదవ్, మండల యువ నాయకుడు కంచర్ల శశిధర్ రెడ్డి, నిమ్మ నాయక్ తండ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సలహాదారులు బాణావతి శంకర్ నాయక్ , ఏఎంసి మాజీ డైరెక్టర్ డైరెక్టర్ లక్ష్మణ్ నాయక్, మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, నాయకులు రమావత స్వామి, యువ నాయకులు నిరంజన్ నాయక్, రవి, ముని, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థుల మెస్ కాస్మెటిక్ చార్జీలు విడుదల చేయాలి

పెద్దవూర ఆగస్టు 3 ప్రభాతవార్త



పెద్దవూర. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సంరక్షణ ప్రభుత్వ విద్యా పరిరక్షణ కై చేపట్టిన సైకిల్ యాత్ర ఆదివారం పెద్దవూరపు చేరుకుంది. ఈ సైకిల్ యాత్రకు సిఐటియు నాయకులు దుబ్బ రాంచంద్రు, బషీర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శోభన్ నాయక్ యాత్రకు స్వాగతం పలికారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న గిరిజన వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత డిసెంబర్ నుండి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి గిరిజన విద్యార్థులు చదువుకునే గిరిజన హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మెటిక్ చార్జీలు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని సైకిల్ యాత్ర చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతుందని అన్నారు.

# స్నేహం ఓ దివ్య ఔషధం

నల్గొండ రూరల్ ఆగస్టు 03, ప్రభాతవార్త:

ప్రతీ వ్యక్తి స్నేహ కాంక్ష కలిగిన ఆలోచనతో ఉన్నపుడే.. నడతలో ఉన్నతి, మాటలో పరిణతితో కూడిన ధోరణి కి ఆస్కారం ఉంటుందని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిటి, పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత మాచన రఘునందన్ అభిప్రాయ పడ్డారు. ఫ్రెండ్ షిప్ డే సందర్భంగా రఘునందన్ నల్లగొండలో మాట్లాడుతూ.. స్నేహ కాంక్ష, యువతలో నాయకత్వ లక్షణాలతో పాటు వ్యక్తిత్వ వికాసానికి దోహద పడుతుందన్నారు. మైత్రి అనేది ఓ అమృత బిందువు అని రఘునందన్ అభిప్రాయ పడ్డారు. సజ్జన సాంగత్యం వల్ల ఆయా వ్యక్తుల జీవితంలో గొప్ప మేలు మలుపులు చోటు చేసుకునేలా చేస్తుందన్నారు. కొన్నిమార్లు అసాధ్యం అనుకున్నవి కూడా సుసాధ్యం ఐన సందర్భాలు మైత్రి వల్లే ఒనగూరాయని రఘునందన్ అన్నారు. దేన్నైనా వదులు కోవచ్చు కాని గొప్ప స్నేహితుల ను, గొప్ప స్నేహాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులు కోకూడదని "మాచన" సూచించారు. మంచి, చెడు రెండు మైత్రి వల్లే అనుభవంలోకి వస్తాయన్నారు. స్నే"హితుడు" గొప్ప పుస్తకం తో సమానం అని అభిప్రాయపడ్డారు.స్నేహం ఓ దివ్యౌషధమని, దాన్నిచెలిమి, మైత్రి, ఫ్రెండ్



షిప్, ఇలా ఎన్ని పేర్లతో పిలుచుకున్నా..సొపతి ఓ మధురానుభూతి కలిగిస్తుందని "మాచన" అభిప్రాయ పడ్డారు. సజ్జన సాంగ్యత్య వల్ల వ్యక్తిత్వ వికాసం మాత్రమే గాక ఆలోచనలో పరిణతి కూడా ఒనగూరుతాయని రఘునందన్ స్పష్టం చేశారు. మంచి నేస్తం, గొప్ప పుస్తకం రెండు సమానమే అన్నారు. మిత్రులు ఎల్లప్పుడూ స్నేహం అనే మాట లో చెరో అక్షరం గానే కొనసాగాలని ఆకాక్షి ంచారు.

# ఇంటింటికి బిజెపి

# ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు

ఆగస్టు3 ప్రభాతవార్త తిప్పర్తి

భారతీయ జనతా పార్టీ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ మరియు జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఆదేశాలతో ఈరోజు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వంగూరి రవి ఆధ్వర్యంలో 265, 266 బూత్ లలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమనికి ..ముఖ్య అతిథులుగా మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పర్తి ఎన్నికల ఇంచార్జ్ ఎస్ కే బాబా మాట్లాడుతూ ఆగస్టు 3, 4, తేదీలలో పోలింగ్ బూత్ లోని ప్రతి ఇంటికి వెళ్లి బూత్ అధ్యక్షుడు పలకరింపు శ్రీ నరేంద్ర మోడీ ప్రభుత్వం విజయాలు సాధించిన ప్రగతి పై అవగాహన కల్పన చేయాలని అన్నారు వికసిత గ్రామం, అన్నదాతకు అండగా, యువత భవిత కోసం బిజెపి, ఆడబిడ్డకు బిజెపి వందనం, మన మోదీ గ్యారంటీ, లాంటి ఎన్నో కార్యక్రమాలు విజయవంతం చేసిన మన మోడీ గురించి ప్రజల్లో తెలియజేసే విధంగా ఒక కరపత్రం ఒక వాల్ స్టిక్కర్ ప్రతి ఇంటికి అందించాలని బూత్ అధ్యక్షులని కోరడం జరిగింది అదేవిధంగా ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు వారు ఇచ్చిన 420 హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు

# మేళ్లచెరువులో రూ.97 లక్షల ఉపాధి పనులు

మేళ్లచెరువు ఆగస్ట్ 3 ప్రభాతవార్త

స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024..25 కాలంలో జరిగిన పనుల గురించి సోషల్ ఆడిట్ సామాజిక తనిఖీ బృందం ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో ఉపాధి నిధుల ద్వారా జరిగిన రూ.97 లక్షల 37 వేల పనులను ప్రజలకు వివరించారు. ఎర్రగట్టుతండాలో జరిగిన గ్రామసభలో రూ.10 లక్షల 60వేల ఉపాధి పనులను ప్రజలకు వివరించారు. మంగలికుంటతండలో జరిగిన గ్రామసభలో



రూ.18 లక్షల 28వేల ఉపాధి పనులను ప్రజలకు వివరించారు. కప్పలకుంటతండాలో జరిగిన గ్రామసభలో రూ.21 లక్ష 7వేల ఉపాధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సభలలో ఉపాధి హామీ అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కన్నెకంటి శైలజ,ఇంజనీరింగ్ కన్సల్టెంట్ అల్లుగెల్లి స ందీప్‌రెడ్డి,ఎస్ఆర్పి కోలపాక సురేంద్రబాబు,గ్రామ కార్యదర్శులు మహ్మద్ అబ్దుల్ ఫరీద్,షేక్ మోసిన్,బాణోతు నవనిత,కొత్త ఉపేందర్,రాంబాబు,కృష్ణవే ణి,అశ్విని,డీఆర్పీలు తిరుపతయ్య, నీరజ,అఖిల్,తేజశ్రీ, శ్రీలత,వీరలక్ష్మి, వంశీ,శిరీష,నవీన్‌తోపాటు గ్రామ పంచాయితీల సిబ్బంది,ఉపాధి హామీసిబ్బంది,మా జీ ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్‌లో సమస్యలు అడిగి తెలుసుకున్న ప్రభుత్వ విప్

రాజాపేట ఆగస్టు 3 ప్రభాతవార్త

పేరుకు ఇండ్లు ఇచ్చినట్టు కాదు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు అందరూ గృహప్రవేశం చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం ఉదయం ఏడు గంటలకు రాజపేట మండల కేంద్రంలోని రజక కాలనీ, ఎస్సీ కాలనీ, నమిల చౌరస్తా, అన్ని వాడలలో ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. రాజపేట పట్టణంలో 40 ఇండ్లు మంజూరు కాగా 34 మంది లబ్ధిదారులు పనులు



ప్రారంభించారని అందులో ఒకరికి బేస్మెంట్ బిల్లు రాగా మరో 14 మంది లబ్ధిదారులకు వారం రోజుల్లో బిల్లు రానున్నట్లు సెక్రటరీ వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేకు వివరించారు. మార్నింగ్ వాక్ చేసి పలువురిని ఆప్యాయంగా పలకరించారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదవారి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. రాజపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు తెలుసుకుని చీపురు పట్టి ఊడ్చి, డ్రైనేజీలో చెత్త తీశారు. మహిళా సంఘాలలో లక్ష రూపాయలు ఇండ్ల లబ్ధిదారులకు రుణం తక్షణమే మంజూరు చేస్తున్నామని బిల్లు మంజూరు అయినప్పుడు 20,000 రూపాయలు కట్ అవుతాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తున్న లబ్ధిదారులను కలిసి పురోగతి ఎక్కడ వరకు వచ్చిందో తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మెటీరియల్ అమ్మాలని సూచించారు. సిమెంట్ ఇటుకలు తయారు చేస్తున్న కేంద్రాన్ని పరిశీలించి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు తక్కువ ధరలకు సప్లై చేయాలని కోరారు. రాజపేట మండల కేంద్రంలో ఉన్న పంచాయతీ కార్మికుల సమస్యలు తెలుసుకుని వారు చేస్తున్న పనిని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేశారు. ప్రతి నిత్యం



వారు, గ్రామప్రజలు బాగుండాలని, వాతావరణం బాగుండాలని చేస్తున్న సేవను గుర్తు చేస్తూ గ్రామపంచాయతీ చీపురు పట్టుకొని చెత్త ఉడ్చారు. గ్రామపంచాయతీ కార్మికులకు కూడా ఈ ప్రభుత్వం మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిందని నిర్మాణం జరుగుతున్న ఇంటిని పరిశీలించారు. అదేవిధంగా వారికి 50 బస్తాల సిమెంటును అందజేస్తామని హామీ ఇచ్చారు. దసరాలోపు గృహప్రవేశాలు చేస్తే పట్టుబట్టలు యాటపోతు ఇస్తానని అన్నారు. నమిల చౌరస్తాలో అశోక్ టీ స్టాల్ వద్ద చాయి పెడుతూ ఉదయం 5 గంటలకు నేనే చాయ్ పెట్టుకుని తాగి మార్నింగ్ వాక్ చేసే వాడిని అని ఐలయ్య ఆహ్లాదపరిచారు. మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి అల్పాహారం ఏర్పాటు చేశారు. ప్రజలతో కలిసి బీర్ల ఐలయ్య అల్పాహారం చేశారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వెంట రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడోత్తు విఠల్ నాయక్, నమిల కేదారి గౌడ్, గౌటే లక్ష్మణ్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు మీడియా ఇన్చార్జి ఇంజ నరేష్, పెద్దోళ్ల ప్రభాకర్, ఆడెపు శ్రీశైలం, ఆకిరెడ్డి రమేష్ అంకతి రమేష్, రాపాక తిరుపతి, బొంత సుధాకర్, పాండవుల బసవరాజ్ గౌడ్, చల్లూరు బాల నర్సయ్య, రేగు సిద్ధులు, రఘునాథపురం అధ్యక్షులు రమేష్, భద్రయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్, కొత్తజాల పాండు, రావుల హరిబాబు రేణిగుంట అధ్యక్షులు బొద్దుల నగేష్, రేణిగుంట కొక్కొండ సిద్దులు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు...పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్ మంజూరీకై వినతి: రాజపేట పట్టణ కేంద్రంలో3వ వాడ కట్టు పద్మశాలి సంఘం కమ్యూన్టి హాల్ మంజూరి కోసం ఆలేరు ప్రభుత్వ విప్ ఎంఎల్ఏ బీర్ల ఐలయ్య కు వినతి పత్రాన్ని అందజేశారు. అందుకు కోసంసానుకూలంగా స్పదించిన ఎంఎల్ఏ మంజూరు చేస్తా అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పద్మ శాలి మూడో వాడకట్టు సభ్యులు పెంట రమేష్,బల్లకృష్ణ గర్దాస్ శ్రీశైలం పెంట సత్యనారాయణ బెంగాల్దాస్ హరిబాబు కొంక భాస్కర్ సన్నపురి నర్సింహులు



తదితరులుపాల్గొన్నారు. ఫ్రెండ్షిప్ డే వేడుకలు : అన్ని బంధాల కన్నా.. స్నేహ బంధమే మిన్న : ఇంజ మహేష్ మాది యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం,.. కల్వపల్లి గ్రామంలో, చర్చి భూమి పూజ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన, ప్రభుత్వ విప్పు, ఆలేరు శాసనసభ్యులు బిర్లా ఐలయ్య స్నేహితుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలయ్య స్వయంగా ఫ్రెండ్షిప్ బాండును బట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఎం ఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కొండపల్లి సురేష్ మాదిగ, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు... నిమిలా మహేందర్ గౌడ్, కంటెస్టెంట్ జెడ్పిటిసి, బుడిగ పెంటయ్య గౌడ్, ఆలేరు యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, ఇంజ నరేష్, కాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు, కాకళ్ళ శ్రీకాంత్, ఇంజశ్రీ రాములు, ఇంజస్ట్ స్టీవెన్, ఎస్సీ సెల్ మండల నాయకులు... కలకుంట్ల సంపత్, బాపట్ల రాజు తదితరులు పాల్గొన్నారు. మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి విజ్ఞప్తి మేరకు మిల్క్ చిల్లింగ్ సెంటర్ భవనం రిపేర్ల కోసం నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కోరగా త్వరలోనే నిధులు మంజూరీ చేస్తానని హామీ ఇచ్చారు.

## తెలంగాణ ఐకాన్ అవార్డ్ పొందిన జర్నలిస్ట్ కోలా నాగేశ్వరరావు



హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 3 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన టియుడబ్ల్యుజె యూనియన్ జిల్లా అధ్యక్షుడు, జర్నలిస్ట్ కోలా నాగేశ్వరరావుకు శనివారం రాత్రి హైద్రాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ సాంస్కృతిక శాఖ సావిత్రిభాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారతదేశ స్వాతంత్ర దినోత్సవాల సందర్భంగా కవి సమ్మేళనం కార్యక్రమంలో తెలంగాణ తల్లి ఐకాన్ అవార్డును మాజీ స్పీకర్, ప్రస్తుత శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి అందజేశారు. ఈ సందర్భంగా సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ జర్నలిస్ట్‌లు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ సమాజ సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో జర్నలిస్ట్ సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పథకాలు అందించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో పూలే ఫౌండేషన్ చైర్మన్ బోయ గోపి,విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చీకూరి లీలావతి,బిసి సంఘం నాయకులు ఉప్పు సత్యనారాయణ, బాలకృష్ణ, పరమేశ్వరి, నామోజి,నవిత, భాగ్యమ్మ ,నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత సత్సంగం కార్యక్రమం



హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 3 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలో ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో భగవద్గీత సత్సంగ కార్యక్రమం ఆదివారం పట్టణంలోని వాసవిభవనంలో నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో భాగంగా భగవద్గీతలోని 3వ అధ్యాయాన్ని వైదిక మత గురువులు భక్తులకు వివరించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా సిఐ జి.చరమం దరాజు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చిల్లంచర్ల ఆనంద్,మట్టపల్లి వెంకట నా రాయణ, పొలిశెట్టి లక్ష్మినరసింహారావు,ఆరేటి వెంకటలక్ష్మి,గణేష్, గోపి,నాగేశ్వరరావు,భక్తబృందం పాల్గొన్నారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవం

మునగాల ఆగస్టు 3 ప్రభాతవార్త

మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మిత్రులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకోవడంతోపాటు ఫ్రెండ్షిప్ బ్యాండ్లను కట్టుకోవడం జరిగింది. అన్ని బంధాల్లో కెల్లా స్నేహబంధం గొప్పదని తెలిపారు. ఆపదలో మిత్రుని యొక్క ధైర్యం ఎంతగానో మనోధైర్యాన్ని కల్పిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరూ స్నేహితులను కలిగి ఉంటే వారి యొక్క ఆయుష్ ప్రమాణాలు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. మానవ జీవితంలో స్నేహ కొనసాగింపు గొప్పదన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో ఎన్ని ఆటుపోటులు ఉన్నప్పటికీ మిత్రుల కోసం సమయాన్ని వెచ్చించాలన్నారు. మండల వ్యాప్తంగా ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు సోషల్ మీడియాలో భారీగా తెలుపుకున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మునగాల ఆగస్టు 3 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200809 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారము పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గురువుల ప్రోత్సాహం, చక్కటి విద్యా బోధనతో జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగామని మంచి భవిష్యత్తును పొందగలిగామని పూర్వ విద్యార్థులు అన్నారు. గురువుల సేవలను ఎన్నటికీ మర్చిపోలేమన్నారు. వారి విద్యా బోధన జీవితాలకు గట్టి పునాది వేసింది అన్నారు. తమ శిష్యులు మంచి స్థాయికి ఎదగాలని కోరుకున్న ఉపాధ్యాయులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గురువులు జెట్టి. రామిరెడ్డి, సామినేని .శ్రీనివాస్, పోటు .నరసింహారావు, బ్రహ్మానందం, మధుసూదన్ రెడ్డి, నాగరాజు లను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశాలు ఆనాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎంతో క్రమశిక్షణతో చదువుకున్న ఫలితంగానే మంచి భవిష్యత్తు పొందగలిగారు అన్నారు. మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగన్ వాడి టీచర్లు ఆయాలకు పింఛన్ కల్పించాలి.

### ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న



మిర్యాలగూడ. ఆగస్టు 3 ప్రభాతవార్త

అంగన్ వాడి టీచర్లు. ఆయాలకు పింఛన్ సౌకర్యం కల్పించాలని ఐ ఎన్ టీ యూ సీ జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న అన్నారు. ఆదివారం మిర్యాలగూడలో జరిగిన ఇందిర ప్రియదర్శిని అంగన్వాడీ టీచర్లు ఆయాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు 5లక్షలు. ఆయాలకు 2లక్షలు రిటైర్ మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టీ యూ సీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి మైనొద్దీన్, వైస్ ప్రెసిడెంట్ పరికే వెంకటేశ్వర్లు, పట్టణఅధ్యక్షులు చాందుపాషా, జూలకంటి మల్లేశ్వరి విజయ, మాధవి, రజియా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు కాదు ఆరు మోసాలు



మాడుగులపల్లి, ఆగస్టు 03ప్రభాత వార్త

కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో ఇచ్చినవి, ఆరు గ్యారెంటీ లు కావని, అవి ఆరుమోసాలని బిజెపి మండల అధ్యక్షుడు జాన్‌రెడ్డి అన్నారు. దాచారం, మర్రి గూడెం గ్రామాల్లో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పతకాలను ఇంటింటికి వివరిస్తూ, రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం తీరును మోసాను, బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఆదేశాలమేరకు వివరిస్తున్న, బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట్ రెడ్డి బీజేపీ నాయకులు,నాగరాజు తదితరులున్నారు.

## మహిళల సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలి: సిపిఐ

మిర్యాలగూడ. ఆగస్టు 3 ప్రభాతవార్త



క్తేంద్ర ప్రభుత్వం ఒక వైపు నిత్యావసరాల ధరలు పెంచుకుంటూ పోతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఆత్మీయ భరోసా మహాలక్షి ్మ పథకాలు అమలు చేయకపోవడంతో పేదలు పేదలుగానే ఉంటున్నారని దామరచర్ల మండల సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆరోపించారు. ఆదివారం దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామ మహిళ రైతు కూలీలతో కలిసి కేంద్ర ప్రభుత్వం నిత్యవసరాల ధరలు తగ్గించి రాష్ట్ర ప్రభుత్వం ఆత్మీయ భరోసా మహాలక్షి ్మ పథకాలను వెంటనే అమలు చేయాలని పొలంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో మతం పేరు చెప్పుకుని మూడోసారి అధికారంలో వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం సామ్రాజ్యవాదులను పెంచి పోషిస్తున్నారన్నారు. దేశంలోనే 80 శాతం పైన ఉన్న పేద బడుగు బలహీన వర్గాలను వారి సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా నిరక్ష ్యం చేయడం సరైంది కాదన్నారు. ఏది ఏమైనా వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని. లేని పక్షంలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను సమీకరించి భారీ ఉద్యమాలకు శ్రీకారం చుడుతామన్నారు. ఆత్మీయ భరోసా మహాలక్షి ్మ పథకాలను వెంటనే అమలు చేసి పేదల ఖాతాలో డబ్బులు జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ధనావత్ బుజ్జి లలిత మంగ్లీ జూబ్లీ తమిళి రాణి సుధా సావిత్రి నాగమ్మ రాములమ్మ నాగమణి

## రైతులకు పిఎం కిసాన్ నిధులు జమ

### జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి

మాడుగులపల్లి, ఆగస్టు 03ప్రభాత వార్త



కేంద్ర ప్రభుత్వం రైతులకు పి ఎం కిసాన్ నిధుల కింద, నాలుగ నెలలకోసారి మూడు విడుతలుగా సంవత్సరానికి ఆరువేల రూపాయలను అందిస్తుందని, 20 వ విడత అందించే నిధులను ప్రధాని నరేంద్ర మోడీ శనివారం విడుదల చేయాగా, మండల వ్యాప్తంగా భూమి కలిగిన రైతుల ఖాతాల్లో జమ అయి నట్లు బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల లో బీజేపీ పార్టీ తప్పక పోటీలో ఉంటుందని గెలుపే లక్ష ్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని మాట్లాడారు.

## మూసి నీటితో చెరువులను నింపాలి

మాడుగులపల్లి, ఆగస్టు 03ప్రభాత వార్త



నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిండి నిండుకుండలా ఉన్నా, హైదరాబాద్ లో కురిసిన వర్షాలతో, మూసి ప్రాజెక్ట్ నిండినప్పటి,నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటాయని,మూసి ఆయకట్టు కింద ఒకటి, రెండు రోజులు మూసి గేట్లు ఎత్తినా,ఇటు చెరువులు నిండక, భూగర్భ జలాలు పెరగక, బోర్లు పోయక, బావులలో నీరు అడుగంటి పోవడం తో,ఇంకా వరినాట్లు వేయక అదును దాటి పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్న,నకిరేకల్, కేతపల్లి, మాడుగులపల్లి, వేములపల్లి మండలాలకు చెందిన రైతులు మూసి కుడికాలువకు నీటిని విడుదల చేసి కొన్ని వందల ఎకరాల కు సాగునీరందించి రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య మూసి అధికారులను కోరారు.

## డిసిప్లెనరీ కమిటీ సభ్యునిగా యాదగిరి రెడ్డి

మిర్యాలగూడ. ఆగస్టు 3 ప్రభాతవార్త



ప్రోగ్రెసివ్ రికగ్నస్డ్ టీచర్స్ యూనియన్ (టీ ఎస్) డిసిప్లెనరీ కమిటీ సభ్యునిగా మిర్యాలగూడ పట్టణం లోని బకల్ వాడి పాఠశాల ఫిజిక్స్ ఉపాధ్యాయుడు పాదూరి యాదగిరి రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు లక్ష ్మణ్ దామోదర్ రెడ్డి లు ఆదివారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు.

## సేవా దృక్పధంతో వైద్య సేవలు అందించాలి



మిర్యాలగూడ. ఆగస్టు 3 ప్రభాతవార్త

ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల నిర్వాహకులు పేదలకు సేవా దృక్పధం తో వైద్య సేవలు అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. ఆదివారం ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో ఓజోన్ ఆసుపత్రి నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేద రోగులు ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిభిరంలో పలువురికి జనరల్ మెడిసిన్, అర్థో, న్యూరో, పిజిషన్, న్యూరో సర్జరీ, కార్డియాలజీ, ఆప్తమాలజీ, ఈసీజీ, 2డి ఈకో పరీక్షలు జరిపారు. కార్యక్రమంలో ఓజోన్ హాస్పిటల్ డైరెక్టర్స్ మధుసూదన్ రెడ్డి, రవీందర్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, వైద్య బృందం భరత్ కుమార్, సురేష్ గుడే, నిఖిల్ దేశముక్, కళ్యాణ్, అరుణ, ఇంద్రసేన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్కేటింగ్ ఛాంపియన్ షిప్‌లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన అంబిటస్ స్కూల్ విద్యార్థులు




చౌటుప్పల్, ఆగస్టు 3 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని అంబిటస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు గ్రేటర్ హైద్రాబాద్ ఇంటర్ స్కూల్ స్కెటింగ్ ఛాంపియన్ షిప్ – 2025 ప్రొఫెసర్ జయశంకర్ స్పోర్ట్స్ హబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన స్కెటింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో విశేష ప్రతిభను కనపర్చారు. స్కూల్‌కు చెందిన 28 మంది విద్యార్థులు పాల్గొనగా 16 మంది ఉత్తమ ప్రతిభ కనపర్చి విజేతలుగా నిలిచారు. ఈ సందర్బంగా పాఠశాల చైర్మన్ కుంచాలం జైపాల్‌రెడ్డి ప్రతిభ కనపర్చిన విద్యార్థులను అభినందించారు.

## ఆర్ధిక సహాయం అందజేత



సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామానికి చెందిన బిజెపి మాజీ మండల ఉపాధ్యక్షులు ఆరుట్ల వెంకటేష్ యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వారి పిల్లలను ఆదుకునేందుకు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥గంగిడి మనోహర్‌రెడ్డి సమకూర్చిన రూ.50 వేల చెక్కును బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి, మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్‌ల ఆద్వర్యంలో ఆదివారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. అదే విధంగా మండల శాఖ సమకూర్చిన రూ.30 వేలు, చిమిర్యాల గ్రామశాఖ నుంచి సమకూర్చిన రూ.70500లను మొత్తం రూ.1.50500లను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో సైతం పార్టీ పరంగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో చిమిర్యాల గ్రామ మాజీ సర్పంచు గడ్డం స్వామి, నాయకులు సుర్వి వెంకటేశం, సంపతి సుధాకర్‌రెడ్డి, బోడ శివకుమార్, కేసాని యాదయ్య, దండుగల నాగేష్, సుర్కంటి నర్సిరెడిడ, సుర్కంటి రవీందర్‌రెడ్డి, ఎల్కరాజు శ్రీను, సుర్వి కుమార్, చెరుకు గణేష్, కిరణ్, చిన్ని సంతోష్ తదితరులున్నారు.

## ఇంటింటికి మోడీ సంక్షేమ పథకాలను అందజేయాలి



సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి అన్నారు. ఇంటింటికి బిజెపి, ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షులు అనే కార్యక్రమంలో భాగంగా చిమిర్యాల భూత్ అద్యక్షులు బోడ శివకుమార్ ఆధ్వర్యంలో బూత్ కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు కాంగ్రెస్ వైఫల్యాలను ఇంటింటికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్, మాజీ సర్పంచు గడ్డం స్వామి, నాయకులు సుర్వి వెంకటేశం, సంపతి సుధాకర్‌రెడ్డి, బోడ శివకుమార్, కేసాని యాదయ్య, దండుగల నాగేష్, సుర్కంటి నర్సిరెడ్డి, సుర్కంటి రవీందర్‌రెడ్డి, ఎల్కరాజు శ్రీను, సుర్వి కుమార్, చెరుకు గణేష్, కిరణ్, చిన్ని సంతోష్ తదితరులున్నారు.

# ఘనంగా శ్రీ నమ్మాళ్వారుల విగ్రహాలప్రతిష్ట

హుజూర్‌నగర్ రూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో ని శ్రీ శాల్మలికంద ఆదివరాహ లక్ష్మీనృరసింహ వేణు గోపాలస్వామి దేవస్థానం లో ఆదివారం శ్రీ నమ్మాళ్వారుల మనవాళమామునుల ఉత్సవ మూర్తుల ప్రతిష్టకార్యక్రమం అత్యంత వైభవం గా నిర్వహించారు. ముడుంబై పవన్ కుమారా చార్యులు ఆస్థాన యజ్ఞాచార్యులు, స్థానాచార్యు లు, అర్చక స్వాముల ఆధ్వర్యంలో జరిపారు. ఈ నమ్మాళ్వారులవిగ్రహాలను హైదరాబాద్ కు చెందిన కందాళ గిరిధరాచార్యులు, కోమలి దంపతులు, వేదాంతం కృష్ణమాచార్యులు, సుజాత దంపతులు అందజేసారు. ఈ కార్యక్రమం ఘనం



గా నిర్వహించేందుకు రూ10,116 ములుగు భాస్కర ప్రసాద్, వీణ దంపతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు తిపిరిశెట్టి హరీష్‌కుమార్, గంధం అంజయ్య, కోలకృష్ణ ప్రసాద్, వేముల నరసింహారావు, పెనుబెల్లి హనుమంతరావు,



మేరిగ కవిత, ఈవో ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, శ్రీనివాస చార్యులు, ముడుంబై శ్రీరంగాచార్యులు, ముడుంబై మధుసూదనాచార్యులు, ముడుంబై లక్ష్మీనాథచా ర్యులు, యరగాని గోపాలం, యరగాని పూర్ణ, కాసాని గోపాలం, మాడుగుల లింగయ్య, కొత్త కళావతి , భక్తులు , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఉల్లాసంగా స్నేహితుల దినోత్సవం

నేరేడుచర్ల, ఆగస్టు 3, ప్రభాతవార్త:



స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం నేరేడుచర్లలో ఉల్లాసంగా ఉత్సాహంగా అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వాకింగ్ గ్రూపు, ఇంపాక్ట్ క్లబ్ ల ఆధ్వర్యంలో వేరువేరుగా కేక్ కట్ చేసి ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టుకొని ఒకరినొకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు




తెలుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో వాకింగ్ గ్రూప్ సభ్యులు రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, రాచకొండ శ్రీనివాసరావు, సుంకర క్రాంతి కుమార్, నిమ్మగడ్డ సుబ్బారావు, గొల్ల సుధాకర్, రెడ్డిమల్ల వెంకట రమణారెడ్డి, ఉప్పల కృపాకర్, పొనుగోటి జంగారావు, కుంకు మోహన్‌రావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, మాశెట్టి సైదయ్య, ముచ్చర్ల గోపాలకృష్ణ, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, రీసెల్ రీజినల్ డైరెక్టర్ ఇంపాక్ట్ ట్రైనర్ వీరవెల్లి శ్రీలత, యాదా సంతోషి పోలిశెట్టి ధనలక్ష్మి, గెల్లి మహాలక్ష్మి, రాచకొండ స్వాతి, గెల్లి అనుష, గరిణె అనురాధ, గెల్లి పుష్పలత, చీదేళ్ల లక్ష్మి గోపిక, దేవరశెట్టి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలు ముద్దు..డబ్బా పాలు వద్దు

మేళ్లచెరువు, ఆగస్టు 3, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన మేళ్లచెరువులో అంగన్‌వాడీ కేంద్రాలలో జరిగిన తల్లిపాల వారోత్సవాలు, అవేర్‌నెస్ కార్యక్రమాలలో ఉల్లి ప్రియాంక మాట్లాడుతూ కాన్పు అయిన అరగంట నుంచి బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, 6 నెలల వరకు పూర్తిస్థాయిలో తల్లిపాలు తాపాలని, మంచినీరు కూడా తాగించకూడదని, కనీసం రోజుకు 8సార్లు తగ్గకుండా తల్లి బిడ్డకు పాలివ్వాలని, తల్లిపాలు చాలా ముద్దు అని, తల్లి పాల వల్ల చిన్నారులకు వ్యాధినిరోధకశక్తి పూర్తిస్థాయిలో లభిస్తుందని, ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని అన్నారు. డబ్బాపాలు, పోతపాలు వల్ల బిడ్డకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని, పోతపాలు పోయకూడదని, డబ్బాపాలు వద్దు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ ఫరీద్, బొగ్గవరపు శ్రీదేవి, కర్నాటి లక్ష్మి , శ్రీవిద్య, శ్రీలత, రత్నకుమారి, జనిగె వెంకటనర్సమ్మ, విక్టోరియా, ఉమతోపాటు పలువురు టీచర్లు, ఆయాలు, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## బీసీ ల క్రిమిలేయర్ విధానం ఎత్తి వేయాలి

హుజూర్‌నగర్ టౌన్, ఆగస్టు 3, ప్రభాతవార్త:



బీసీలకు విద్య, ఉద్యోగాల కల్పనల రిజర్వేషన్ల పై విధించిన క్రిమిలేయర్ విధానంను ఎత్తివేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ హక్కు ల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన హుజూర్‌నగర్ పట్టణం లోని బిసి భవన్ లో ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయ సమావేశం లో ఆయన మాట్లాడుతూ బీసీలకు పారిశ్రామిక పాలసీలో 50 కోటా ఇవ్వాలని, అలాగే హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జిల నియామకం లో ఎస్సీ, ఎస్టీ బీసీ రిజర్వేషన్ ప్రవేశపెట్టాలని కోరారు. అంతేకాకుండా ప్రవేటు రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేంతవరకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక చొరవ తో కేంద్రాన్ని ఒప్పిం చేందుకు కృషి చేయాలని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు అమలు కోసం షెడ్యూల్ 9 లో చట్టసవరణ చేసి 50 రిజర్వేషన్ సీలింగ్ ఎత్తివేయాలని కోరారు. తెలంగాణ లోని బిజెపి ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ ఆమోదింపజేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతో పాటు అవసరమైతే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు. వెనుకబడి న వర్గాల ప్రతినిధి గా చెప్పుకుంటున్న ప్రధానిమోడీ బీసీ రిజర్వేషన్లకు ఆమోదిస్తారా లేదా అని తేలాల్సి ఉందన్నారు. ముస్లింల పేరు చెబుతూ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు బిజెపి ప్రయత్నిస్తున్నదని కేంద్రంలో అధికారంలో ఉండి రిజర్వేషన్ ప్రక్రియను తమ అధికారాన్ని ఉపయోగిం చి బీసీలకు న్యాయం చేయాల్సింది పోయి బిజెపి వారే హైదరాబాద్లో ధర్నా చేయడం హాస్యాస్పదం గా ఉందన్నారు. ఈ సమావేశం లో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, రైతు సంఘం రాష్ట్రసమితి సభ్యులు జక్కుల రమేష్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, జక్కుల రమణ ఉన్నారు.

## వైభవంగా నూతన కోనేరు ప్రారంభం

లక్ష తులసీ అర్చనలు

మేళ్లచెరువు , ఆగస్టు 3, ప్రభాతవార్త:



మండలంలోని రామాపురం గ్రామపంచాయితీ పరిధిలోగల రెయిన్ ఇండస్ట్రీయస్ ప్రియా సిమెంట్ ప్రియానగర్ కాలనీలో ఆదివారం శ్రావణ మాసోత్సవా ల కార్యక్రమాలలో భాగంగా శ్రీకోదండరామాలయంలో లక్ష తులసీదళాలతో లక్షపత్రి పూజలు అత్యంత వైభవంగా నిర్వహించి నూతన కోనేరును ప్రారం భించారు. కోనేరు ప్రాంగణంలో శ్రావణ అభిషేకములు, జలాభిషేకములు, గోమాతకు ప్రత్యేక పూజలు, విశేష ఆరాధనలు, మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పరిశ్రమ సీనియర్ జనరల్ మేనేజర్ ఆవుల సీతారాంరెడ్డి ఉష, డిజిఎం చెరుకువాడ వెంకటేశ్వ రరావు పద్మ దంపతులు, వేద పండితులు, అన్ని విభాగాల అధికారులు, పెద్ద సంఖ్యలో కార్మికులు, కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.




## రాజకీయరణభేరి సభకు తరలివెళ్లిన నేరడుచర్ల ఆర్యవైశ్య నేతలు

నేరేడుచర్ల, ఆగస్టు 3, ప్రభాతవార్త:




వైశ్యుల ఆత్మగౌరవం హక్కుల సాధన కోసం హైదరాబాదు లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఆదివారం నిర్వహించిన వైశ్య రాజకీయ రణభేరి సభకు నేరేడుచర్ల ఆర్యవైశ్య సంఘం నేతలు తరలి వెళ్లారు. రణభేరి సభకు తరలి వెళ్లిన వారిలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాచకొండ శ్రీనివాసరావు, జిల్లా నాయకులు పాల్వాయి కృష్ణమూర్తి, జూలూరి అశోక్, యాదా ఎల్లయ్య, గజవెల్లి వెంకటేశ్వర్లు, గుంటూరు శీను, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, గోళ్ల సుధాకర్, పోలిశెట్టి అశోక్, చెరుకు రాము, నోముల రామారావు, తాటికొండ జగదీష్, చందా కిషన్, తాటికొండ రవి, కందిబండ సురేష్, కన్న గుండ్ల శ్రీనివాస్, చింతా అనిల్, వజ్రపు వెంకటేశ్వర్లు, ఆతుకూరి సత్యనారాయణ, ఎలికంటి వెంకన్న, తదితరులు ఉన్నారు.


## ప్రతి పేదవాడికి సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం



నేరేడుచర్ల , ఆగస్టు 3 , ప్రభాతవార్త :

ధనవంతులు తినే సన్న బియ్యం ప్రతి పేదవాడికి అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమనిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం నేరేడుచర్లలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం సందీప్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ ల తో కలిసి రేషన్ కార్డులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తుందన్నారు. రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆలోచనే నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఒక్క నూతన రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్‌కార్డులు మంజూరు చేయడమే కాకుండా మార్పులు , చేర్పులు అదనంగా కుటుంబ సభ్యులను చేర్చడం తదితర లతో నూతన రేషన్ కార్డులను మంజూరు చేసిందని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు షేక్ బాషా, రణపంగ నాగయ్య, చెరువు సంఘం చైర్మన్ పెరబోయిన వీరయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు నక్క రమాదేవి, మాజీ సర్పంచులు ఆకారపు వెంకటేశ్వర్లు, చింతమల్ల సైదులు, జంగిలి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొణతం సీతారామరెడ్డి, కొణతం రామ్ రెడ్డి, మాల్యాద్రి, కోటి, పాల్గొన్నారు.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని చండీ, కుబేర, పాశుపత యాగం



రాజాపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త

రాజాపేటకు చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర్ శర్మ అధ్యక్షతన శనివారం భువనగిరి ఎమ్మెన్నార్ గార్డెన్ లో ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా స్థాయి ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జూలై నెలలో హైదరాబాద్ తుల్జా భవన్లో నిర్వహించిన చండీ, కుబేర, పాశుపత యాగం విజయవంతం అయినందుకు భువనగిరిలో రాష్ట్రంలోనే మొట్టమొదటి అభినందన సభ ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర శర్మ తెలుపుతూ కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు పాలకులు ఆయురారోగ్యాలతో ఉండాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షి స్తూ ధూప, దీప, నైవేద్య అర్చక జీవితాలు బాగుపడాలని హైదరాబాదులో చండీ కుబేర పాశుపత యాగం నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి తిరునగరి వెంకటాద్రి స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ధూప దీప నైవేద్య అర్చకులకు తెలియజేస్తూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘ కన్వీనర్ హర కీర్తి అమరేశ్వర శర్మ, మహిళా కన్వీనర్ విశాలాక్షి , రాష్ట్ర సహాయ కార్యదర్శి పవన్ శర్మ, ప్రచార కార్యదర్శి పరిపూర్ణాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమారా చార్యులు, కోశాధికారి అమలేశ్వర్, గౌరవ సలహాదారులు వేణుగోపాల శర్మ,,సభ్యులు కిషోర్ కుమార చార్యులు, కోటేశ్వర్ వల్లంబట్ల శ్రీనివాస్ శర్మ, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, జిల్లా అర్చకులు పాల్గొన్నారు. యాగంలో పాల్గొన్న జిల్లా అర్చకులకు రాష్ట్ర అధ్యక్షులు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు జిల్లా అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర్ శర్మ పాల్గొన్న వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఇతర రాష్ట్ర బాధ్యులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## గోపాలమిత్ర కుటుంబానికి రూ. 68వేల సాయం



రాజపేట ఆగస్టు 3 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం( టీఎస్ఎల్డిఏ)లో పనిచేస్తున్న రాజాపేట మండలం, బొందుగుల గ్రామానికి చెందిన అమరాజు పరుషరాములు (గోపాలమిత్ర) ( 50) జూలై 28న చనిపోగా యాదాద్రి భువనగిరి జిల్లాలో పని చేస్తున్న 63 మంది గోపాల మిత్రులు,5 గురు మైత్రిలు కలిసి తన కుటుంబానికి 68,000 రూపాయలు ఆర్థిక సహాయం ఆదివారం అందజేసి కుటుంబానికి మానసికంగా ధైర్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వంగూరి గోవింద్, జిల్లా అధ్యక్షులు పులెపాక రాములు, ఉప అధ్యక్షులు కంకల మల్లేశం, జిల్లా సలహాదారు బర్మా రాంచందర్ ,ప్రధాన కార్యదర్శి రేగు బాలరాజు, రాష్ట్ర ఉప అధ్యక్షులు సట్టు బాలకిషన్, కమిటీ మెంబర్ శికిలం కుమారస్వామి,గోపాల మిత్రులు సుధాకర్, మైత్రి మెరుగు స్వామి, ముత్తయ్య,కొమురయ్య, శ్రీకాంత్, వేణు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త



త్తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామానికి చెందిన జూపల్లి పెద్ద సత్తెమ్మ ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, ఆవుల అశోక్, ఆలేటి శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుకుట్ల ఇస్తారి, జూపల్లి నాగేష్, సాప బిక్షపతి, పాల్గొన్నారు

## పోచమ్మ తల్లి బోనాల పండుగ




తుర్కపల్లి, ఆగస్టు 3 ప్రభాత వార్త

త్తుర్కపల్లి మండల కేంద్రంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలందరూ డప్పు చప్పులతో బోనాలను పోచమ్మ తల్లి దేవాలయం వద్దకు తీసుకెళ్లి బోనాలను అమ్మవారికి సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ప్రతి ఏటా శ్రావణ మాసంలో నిర్వహించే బోనాల్లో భాగంగా అమ్మవారికి బోనాలను సమర్పించినట్లు, పిల్లాపాపలతో గ్రామమంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పలుగుల మైసమ్మ తల్లిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

తుర్కపల్లి ,ఆగస్టు 3 ప్రభాత వార్త



వాసాలమర్రి గ్రామ పరిధిలోని శ్రీ పలుగుల మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ కొక్కొండ సత్తయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎలగల రాజయ్య, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ డొంకెన్ వెంకటేష్, జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మండల ఉపాధ్యక్షులు రాజారాం నాయక్, పనగట్ల సుదర్శన్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాయిల రఘు, పాల్గొన్నారు

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

రాజపేట ఆగస్టు 3 ప్రభాతవార్త

ఆర్థిక ఇబ్బందులు తాళలేక అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రఘునాథపురంలో చోటుచేసుకుంది. గడ్డమీది మల్లేశం తండ్రి కృష్ణయ్య కి ఇద్దరు కుమార్తెలు, ఒక కొడుకు.అతని కొడుకు గడ్డమీది రాజు(25) సంవత్సరాలు వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. శనివారం సాయంత్రం 6.00 గంటల సమయంలో బయటికి వెళ్తున్నానని చెప్పి తన బైక్ పైన ఇంటినుండి బయటికి వెళ్లిన రాజు రాత్రి ఇంటికి రాలేదు. అతని తండ్రి తెల్లవారుజామున 5.00 గంటలకు వ్యవసాయ బావి వద్ద కి వెళ్లి చూడగా పశువుల కొట్టంలో అతని కొడుకు గడ్డమీది రాజు మంచం పై పడుకొని చనిపోయి ఉన్నట్లు గమనించాడు. మృతుడికి ట్రాక్టర్ ఫైనాన్సుతో పాటు మరికొన్ని అప్పులు ఉన్నాయి.ఆర్థిక ఇబ్బందుల తో తన కొడుకు ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడు తండ్రి ఫిర్యాదు చేయగా ఎస్ ఐ ఎస్.అనిల్ కుమార్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.




## గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యం



తుర్కపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త

గ్రామీణ వికాసం బీజెపితోనే సాధ్యమని మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు..ఆదివారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో 43,44 ,45 బూత్ లలో గ్రామీణ వికాసం బిజెపి తోనే సాధ్యం అనే కరపత్రాన్ని ఆవిష్కరించారు. తెలంగాణలో మార్పు రాలేదని, బతుకులు మారలేదని, కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందు దొందే అన్న చందంగా పాలన ఉందని అన్నారు. బీఆర్ఎస్ పాలన ఫామ్ హౌస్ నుండి సాగితే కాంగ్రెస్ పాలన ఢిల్లీ నుండి సాగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని, నిరుద్యోగ భృతి, మహిళలకు 2500 ఆర్థిక సహాయం, ఉచిత స్కూటీలు, కళ్యాణ లక్ష్మి తులం బంగారం కోసం మహిళలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య, బానోతు శంకర్ నాయక్, బోట్ల నరసింహ యాదవ్, ఏడుమూల ఆంజనేయులు, పాముల ప్రవీణ్, మేకల పాండు యాదవ్ ,పాముల రవి, పాముల రామచంద్రం, లెక్కల బిక్షపతి, నరేష్ నాయక్ ,బాలకృష్ణ, సన్నీ, అనిల్ ,వేణు పాల్గొన్నారు

## గొలుసు కట్టు చెరువులను, నింపండి

రాజాపేట ఆగస్టు 3 ప్రభాత వార్త



రాజపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరి చేసి, మండలంలోని అన్ని గొలుసు కట్టు చెరువులను కాలువల ద్వారా నీటిని నింపాలని కోరుతూ ఆదివారం రాజపేట మండల బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ అభివృద్ధి పత్రం అందజేశారు.భారతీయ జనతా పార్టి మండల శాఖ అధ్యక్షులు మేకల రమేష్ అధ్యక్షతన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని కలిసి వెంటనే మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మండలంలోని అన్ని గొలుసుకట్టు చెరువుల నింపాలని కోరారు. ఒకవేళ జాప్యం చేసినట్లయితే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు ధర్నా చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మాజీ ఎంపిటిసి దాచేపల్లి రాజు, పట్టణ అధ్యక్షులు సాధన బోయిన శంకర్, కుమ్మరి లక్ష్మణ్,దాచేపల్లి శ్రీనివాస్, మెండు భగవాన్ రెడ్డి, మార్క శివ,కాసోజు సంపత్, బిర్రు సురేష్, కోయ మధు,చింతం వేణు,పూస రాజు, చిగుల్లా బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ సెల్ అధ్యక్షునిగా జీవన్ రెడ్డి

యాదగిరిగుట్ట, జులై 3 ప్రభాతవార్త



లేబర్ సెల్ స్టేట్ ఇంచార్జ్ జగన్నాథ్ రావు !! స్టేట్ అధ్యక్షులు రాంబాగ్ ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం వివిధ జిల్లాల అధ్యక్షులను నియ మించడం జరిగింది. ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులుగా సుడుగు జీవన్ రెడ్డి ని నియమించారు. ఈ ఎన్నికకై సహకరించిన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీ ఉమ్మడి జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఉత్తంకుమార్ రెడ్డి కి ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు బీర్ల అయిలయ్యా కి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా లేబర్ సెల్ నూతన అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట కాంగ్రెస్ నాయకులు వంగ పల్లి అరుణ్ కుమార్ చింతకింది రాజు ఎర్రగుంట్ల చంద్రశేఖర్ ప్రశాంత్ సాంబారపు ప్రేమ్ కుమార్ సుడుగు భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి నియోజకవర్గ బీసీల ఆత్మగౌరవ సమావేశం

*తిరుమలగిరి ఆగస్టు 3 ప్రభాతవార్తబీసీల*

ఐక్యత కోసం వారి చైతన్యమే లక్ష్యంగా బీసీల లోని అన్ని కులాలను ఏకం చేసి రాజ్యాధికారం సాధించడమే ధ్యేయంగా బీసీలలోనే అన్ని కులాల ఆలోచనలు అన్నిటినీ కలిపి ఒకే ఆలోచనగా చేసి స్థాపించబడిన మన ఆలోచన సాధన సమితి అని వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు తెలిపారు బీసీల చైతన్యం గ్రామ బాట పేరుతో సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రంలో ఆదివారం రోజున బీసీల ఆత్మగౌరవ జెండా అయిన మన ఆలోచన సాధన సమితి జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధ్యం కావాలంటే పార్లమెంటులో అధికార ప్రతిపక్ష పార్టీలు చిత్తశుద్ధి వహించి తొమ్మిదవ షెడ్యూలు సవరణ చేయడం ద్వారా సాధ్యమైతుందని దానికోసం బీసీలలోని అన్ని కులాలు ఒక్కటై ఐక్య కార్యాచరణ తీసుకొని పోరాటం చేయాలని తద్వారానే రిజర్వేషన్ సాధ్యమైతుందని అలాగే అసెంబ్లీ, పార్లమెంట్ చట్టసభలలో కూడా రిజర్వేషన్ వర్తింప చేయాలని 80 శాతం ఉన్న బీసీలు చట్టసభలలోకెళితే కచ్చితంగా రాజ్యాధికారం సాధ్యమని ఆయన గుర్తు చేశారు. బీసీలు చైతన్యం అయితేనే తప్ప వారి నాయకత్వంలో సబండ వర్గాలైన ఎస్సీలు, ఎస్టీలు,



మైనార్టీలు ,మహిళలు, రైతులు, యువతను కలుపుకొని బహుజన రాజ్యం సాధించుకునే దిశగా కొట్లాడే అవకాశం ఉంటదని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య , మన ఆలోచన సాధన సమితి నాయకులు గిలకత్తుల రాము గౌడ్, సామాజిక ఉద్యమకారులు కందుకూరి ప్రవీణ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంబాబు, సిపిఎం పార్టీ నాయకుడు కడెం లింగయ్య, రజక పోరాట సంఘం నాయకులు పులిమామిడి సోమ!!య్య బిక్షం,డాక్టర్ ఆలేటి శంకర్, యాదవ సంఘం నాయకులు పయ్యావుల వెంకన్న, గాదరబోయిన లింగయ్య, కడెం మల్లయ్య, గౌడ్, మైనార్టీ సంఘం నాయకులు ఎండి రెహమాన్ అలీ, షేక్ ఖాసిం, ఎండి ఆదిల్, కుమ్మరి సంఘం నాయకులు బాల బిందెల సోమయ్య,గౌడ సంఘం నాయకులు కొంపెల్లి రామ్మూర్తి గౌడ్, గిలకత్తుల ఎల్లయ్య మాజీ కౌన్సిలర్ చిరబోయిన హనుమంతు యాదవ్, వడ్డెర కార్మిక సంఘం నాయకులు రూపాని రాములు, పల్లపు సైదులు, మంగలి సంఘం నాయకులు కొత్తగట్టు యాకయ్య, చిన్న యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలముగ్గు ప్రత్యేక పూజలు చేసిన మార్కెట్ చైర్మన్.

*తిరుమలగిరి ఆగస్టు 3 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మున్సిపాలిటీ 11వ వార్డులో శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా ముత్యాలమ్మ తల్లికి తొలి బోనాలు సమర్పించిన తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ లు మరియు విశ్వబ్రాహ్మణ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు నేటితో మొదలుకొని శ్రావణమాసంలో అమ్మవారికి బోనాలు భక్తులు సమర్పిస్తారు మొదటిగా ఆదివారం రోజు విశ్వబ్రాహ్మణులు తొలి బోనం సమర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వై నరేష్ విశ్వబ్రాహ్మణులు రవీందర్ భాస్కర్ నాని శ్రీనివాస్ మల్లికార్జున్ గోవిందమ్మ మధు విశ్వబ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత గ్రామీణ భారతం బిజెపితోనే సాధ్యము

*తిరుమలగిరి ఆగస్టు 3 ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంత రైతుల అభ్యున్నతి కోసం ప్రజల అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వము కృత నిశ్చయంతో పని చేస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య అన్నారు వికసిత గ్రామీణ భారతం బిజెపితోనే సాధ్యము.గ్రామీణ ప్రాంత రైతుల అభ్యున్నతి కోసం ప్రజల అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వము కృత నిశ్చయంతో పని చేస్తుందని ఆదివారం నాడు తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో ఇంటింటి బిజెపి ప్రభుత్వ విజయాలు పేరుతో గ్రామీణ వికసితి భారత్ బిజెపి తోనే సాధ్యమని చెప్పారు గ్రామీణ ప్రాంతాలలో 4948 కోట్లతో 12,800 కిలోమీటర్ల రోడ్లు 383 వంతెనగరం నిర్మించి 17 లక్షల పైగా వీధి దీపాలతో గ్రామీణ ప్రాంతాలలో వెలుగును నింపిందని అన్నారు 100!! ఇళ్లకు నల్ల నీరు మరియు మరుగుదొడ్ల నిర్మాణం చేసింది అన్నారు అనేక కుటుంబాలకు చెందిన రెండు కోట్ల మంది నిరుపేదలకు లబ్ధిదారులకు దేశవ్యాప్తంగా ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమం చేసి నిరుపేద ప్రజల ఆకలి తీర్చిందని చెప్పారు కట్టెల పొయ్యి నుండి గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు పొగ నుండి విముక్తి కలిగించే లక్ష్యంగా ఉజ్వల యోజనతో కనెక్షన్లు గ్యాస్ సిలిండర్ తో సహా ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు చట్టసభలో 33!! రిజర్వేషన్లు మహిళలకు కల్పిస్తూ ఒక కీలక నిర్ణయం తీసుకొని మహిళా సాధికార కుకంకణం కట్టుకొని ఉన్నదని చెప్పారు ఎరువుల సమస్య పరిష్కారం కొర కు రామగుండం ఎరువుల కర్మా గారాన్నిపునరుద్ధరించిందని చెప్పారు ప్రతి మారుమూల ప్రాంతానికి విద్యా వైద్యాన్ని చేరువ చేస్తూ ఎయిమ్స్ ఆస్పత్రి ఏజెన్సీ ప్రాంతాల్లో సమ్మక్క సారక్క గిరిజన వర్సిటీలను ఏర్పాటు చేసిందని తెలిపారు తెలంగాణ ఆర్థిక ప్రగతికి ఊతమిస్తూ రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కాకతీయ టెక్స్టైల్స్ మిల్లులు వరంగల్లో ఏర్పాటు చేస్తూ ఆమోదం తెలిపినది చెప్పారు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు బిజెపి వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలోబిజెపి నాయకులు బిజెపి జిల్లా నాయకులు మూల వెంకటరెడ్డి చిర్ర బోయిన హనుమంతు అంజయ్య కుమార్ నక్క నాగరాజు పాక మహేష్ అవిలయ్య కడారి హరీష్ యాకు కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య.

*.కూసుమంచి, ఆగస్టు3 (ప్రభాతవార్త) :*

రోడ్డు ప్రమాదంలో గాయపడి, కుటుంబానికి భారంగా మారానని మనస్థాపం చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై నాగరాజు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి...పాలేరు గ్రామానికి చెందిన సాయిని మహేష్ (26) ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అప్పటినుంచి ఏమీ పనిచేయకుండా ఇంటిలోనే ఉంటున్నాడు. ఏమీ పనిచేయకుండా ఇంటిలోనే ఉంటూ, కుటుంబానికి భారంగా మారానని మనస్థాపం చెందిన మహేష్ ఆదివారం ఉదయం సుమారు 8:30గంటల సమయంలో తాను నివాసం ఉంటున్న ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మహేష్ తండ్రి నరసయ్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

## జల్లేపల్లిలో ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ.

*తిరుమలాయపాలెం, ఆగస్టు 03(ప్రభాత వార్త)*



తిరుమలాయపాలెం మండల పరిధిలో జల్లేపల్లి గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ బోనాల పండగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో బంధుమిత్రులు ఆడపడుచులు తీరొక్క వస్త్రాలంకరణలు, చేసుకొని ముత్యాలమ్మ బోనాలను అలంకరించి, ఎత్తుకొని ముందు నడుపుకుంటూ డప్పుల మోతలతో ఆడపడుచుల ఆటపాటలతో ఘనంగా అమ్మవారికి చెల్లించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భాష బోయిన వీరన్న, పోట్ల కిరణ్కుమార్, గాదరి బాబు, మస్తాన్, వెంకన్న, శ్రీను, రామకృష్ణ, వీరస్వామి నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## బీసీల విద్యా,, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ ఎత్తివేయాలి

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 03, ప్రభాతవార్త:*

బీసీల విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల పై ఉన్న క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. ఆదివారనాడు ఆయన హుజూర్ నగర్ లోని బిసి భవన్ లో ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ... బీసీలకు పారిశ్రామిక పాలసీలో 50!! కోటా ఇవ్వాలని హైకోర్టు మరియు సుప్రీంకోర్టు జడ్జిల నియామకంలో ఎస్సీ, ఎస్టీ బీసీ రిజర్వేషన్ ప్రవేశపెట్టాలని ప్రయివేటు రంగంలో ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ముస్లింల పేరిట రిజర్వేషన్లు అడ్డుకునేందుకు బిజెపి ప్రయత్నిస్తున్నదని కేంద్రంలో అధికారంలో ఉండి రిజర్వేషన్ ప్రక్రియను తమ అధికారాన్ని ఉపయోగించి



బీసీలకు న్యాయం చేయాల్సింది పోయి బిజెపి వారే హైదరాబాద్లో ధర్నా చేయడం హాస్యాస్పదవని ధర్నాలు చేయడం ఎందుకు షెడ్యూల్ నైన్ లో చేర్చే అంశం కేంద్రం పరిధిలో ఉన్నది కాబట్టి అందుకు రాష్ట్ర బిజెపి నాయకత్వం కేంద్ర బిజెపి నాయకత్వంపై ఒత్తిడి చేయాలని ఆయన సూచించారు ఆయన వెంట ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ రైతు సంఘం రాష్ట్ర సమితి సభ్యులు జక్కుల రమేష్ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ జక్కుల రమణ పాల్గొన్నారు.

## ఘనంగా సిద్ధార్థ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*సూర్యాపేట టౌన్, ఆగస్ట్ 03, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో1989 90 విద్యా సంవత్సరపు ఎస్ఎస్ సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఆ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకున్న వారంతా ఆత్మీయంగా పలకరించుకొని భావోద్వేగానికి లోనయ్యారు. స్నేహితుల దినోత్సవం రోజున ఒక చోట చేరి సందడి చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మర్రు హనుమంతరావును ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుకున్న నాటి విద్యార్థులంతా నేడు వివిధ ఉన్నత స్థాయిలలో ఉండటం పట్ల ఆనంద వ్యక్తం చేశారు. ఎంతో మంది విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు సిద్ధార్థ హై స్కూల్ పునాది వేసిందన్నారు. నాటి విద్యార్థులు మాట్లాడుతూ తాము 2013లో మొదటిసారిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించామన్నారు. మరలా 12 సంవత్సరాల తర్వాత స్నేహితుల దినోత్సవం రోజున తామంత ఒకచోట కలుసుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఈ వేడుకలలో భాగంగా నాటి విద్యార్థులంతా కలిసి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాధిక, శిరీష, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, హనుమంతరావు, విజయకృష్ణ, మంజుల, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు

## కొత్త భవనం నిర్మాణం లేదు! ప్రమాదం తెచ్చిపెట్టారు

*ప్రభాతవార్త కోనరావుపేట*

కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా తయారైంది ఇక్కడి పరిస్థితి. కోనరావుపేట మండలం శివంగళ పల్లి గ్రామంలో రెండేళ్ల క్రితం నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఉపాధి హామీ నిధులు రూ.20 లక్షలు మంజూరయ్యాయి. దీంతో పాత గ్రామ పంచాయతీ భవనం ఎదుట ఇలా గుంతలు తీసి వదిలేశారు. దీంతో కార్యాల యానికి విధులు నిర్వహించటానికి వచ్చే పంచాయతీ కార్యదర్శి, సిబ్బందితో పాటు సమస్యలు విన్నవించడానికి వస్తున్న ప్రజలు గుంతల పక్కనే ఇరుకు స్థలం నుంచి ప్రమాదకర స్థితిలో రాకపోకలు సాగిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి త్వరితగతిన నూతన భవన నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవా లని గ్రామస్థులు కోరుతున్నారు.

# విద్యార్థి ప్రాణాలతో చెలగాటమానుకున్న కార్పొరేట్ విద్యాసంస్థలు

ఆగస్టు 03, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హనుమకొండ నయీమ్నగర్లో లోని ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో చదువుతోన్న విద్యార్థిని అనుమానాస్పదంగా మృతి చెంది కలకలం రేపింది. మంచిర్యాల జిల్లాకు చెందిన మిట్టపల్లి శివాని (16) ఎం.పి.సి మొదటి సంవత్సరం విద్యార్థినీ, కళాశాల ప్రాంగణంలోనే మృతిచెందింది. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం లేకుండా కళాశాల యాజమాన్యం నేరుగా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి మార్చురీకి తరలించింది. ఈ చర్య పై శివాని కుటుంబ సభ్యులతో పాటు విద్యార్థులలోనూ తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఘటనాస్థలంలో ఒక సూసైడ్ నోట్ లభించింది. అందులో కళాశాలలో చేర్చే ముందు ఒక్కసారి ఆలోచించాల్సిందిలే అంటూ అ చదువు నాకు అర్థం అవుతలేదు మా తల్లి తండ్రులు ఇంత ఫీజ్ కట్టి చదువుతున్న నాకు సరైన మార్కులు రావడంలేదు అని శివాని తన మనోవేదనను వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. ఈ కార్పొరేట్ విద్యా విధానమే తన చావుకు కారణం అని ఆ లేఖలో తాను స్పష్టంగా తెలియచేసింది. అంతేగాక ఈ లేఖతో మరింత అనుమానాలు ముదిరాయి. పూర్తి విషయాలను వెలికితీసేందుకు పోలీసులు విచారణ ప్రారంభించారు.



కళాశాల యాజమాన్యం నుంచి ఇప్పటివరకు అధికారిక స్పందన రాలేదు. విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు ఈ ఘటనపై సీరియస్ గా స్పందిస్తూ, నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని, వారి కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని. పై అధికారులు తన చావుకు కారణంమైన విద్య సంస్థ పర్మిషన్ రద్దు చేసి మూసివేయాలని పిడిఎస్యు విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాము.

## తల్లిదండ్రులు, ప్రైవేటు విద్యాలయాల యాజమాన్యాలు కళ్ళు తెరవాలి

రాకేష్ రెడ్డిఆగస్టు 03, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హన్మకొండ, నయీం నగర్ లోని ఓ ప్రయివేటు కళాశాలల లో విద్యార్థిని శివాని సూసైడ్ పై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన తీళిళీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, ఈ సందర్భంగా వారు స్పందిస్తూ, పత్రికా ప్రకటన విడుదల చేయడం జరిగింది. రాకేష్ రెడ్డి కామెంట్స్: తల్లిదండ్రులు, ప్రయివేటు విద్యాలయాల యాజమాన్యాలు కళ్ళు తెరవాల్సిన తరుణమిది. సోషల్ స్టేటస్ కోసం, మార్కుల మోజులో, ర్యాంకుల వేటలో పడి పిల్లలను మానసిక 1స్థితిని పరిగణలోకి తీసుకోకుండా ఒత్తిడికి గురిచేస్తున్న వాళ్లందరికీ ఇది మరో గుణపాఠం. ఇది విద్యార్థిని శివాని ఆత్మహత్య మొదటిది కాదు. కానీ, చివరిది అయ్యేలా మనమంతా కృషి చెయ్యాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పిల్లల అభిరుచిని, వారి లక్ష్యాన్ని గుర్తించకుండా, పరిగణలోకి తీసుకోకుండా తల్లిదండ్రులు చేసిన ఒత్తిడి ఆ చిన్నారి శివాని సూసైడ్ నోట్ లో స్పష్టంగా కనిపిస్తుంది. అల్లారు ముద్దుగా పెంచుకున్న కన్నబిడ్డను కోల్పోయిన ఆ తల్లిదండ్రుల ఆవేదన వర్ణించడం సాధ్యం కాదు ఓదార్చడం కూడా ఎవరి వల్ల కాదు. ఈ సంఘటనకు ఏ ఒక్క కళాశాల యాజమాన్యాన్నో, తల్లిదండ్రులనో నిందించడం సరికాదు. ప్రతీ ఒక్కరూ దీనిపై ఆలోచన చెయ్యాల్సిన అవసరం ఉంది. ప్రైవేటు రెసిడెన్షియల్ హాస్టల్ అనాధికారిక జైళ్లలా కాకుండా, ఆహ్లాదభరితంగా, అమ్మతత్వాన్ని అందించేలా ఉండాలని ఆకాంక్ష. కళాశాలల యాజమాన్యం, అధ్యాపకులు సైతం విద్యార్థుల అభిరుచిని మానసిక స్థితిని గ్రహించి తల్లిదండ్రులకు, పిల్లలకు అర్థం చేయించాల్సిన ఆవశ్యకత ఉంది. అవసరమైతే ప్రత్యేక కౌన్సెలింగ్ తరగతులను తీసుకొని వాళ్ళ మనోగతాన్ని పసిగట్టి ఇలాంటి దుర్ఘటనలు అరికట్టాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. విద్యార్థిని శివాని ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ, చిన్నారి తల్లిదండ్రులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను.

## తండా బాట కార్యక్రమంలో భాగంగా గడప గడపకు బీఆర్ఎస్ పార్టీ

రాయపర్తి ప్రభాతవార్త ఆగస్టు 3

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిర్మాలయాపల్లి గ్రామం తెట్టే కుంట తండ గ్రామంలో, బానోత్ భీమ్లా నాయక్ ఇటీవల తండా పర్యటన లో ఉన్న ళీళిళి ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి గారిని అడుగగా తక్షణమే స్పందించి ఈ రోజు వారి ఇంటికి వెళ్లి ఖిళీళిళి ఫౌండేషన్ఖి ఆధ్వర్యంలో ట్రై సైకిల్" ను అందించిన. ళీళిళి ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి , మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ ముఖ్య నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, గారే నర్సయ్య, ఐత రామ్ చందర్ ఎంపీటీసీ పరిధి ఇంచార్జి చిలువేరు సాయి గౌడ్, ళీళిళి ఫౌండేషన్ ప్రతినిధులు ..లేతకుల మధుకర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, ఐరెడ్డి వెంకట్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, మండల పార్టీ నాయకులు కుందూరు యాదగిరి రెడ్డి, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్,




పోగులకొండ వేణు, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, ఐత కుమార్, ఐత రవి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, ఐత జంపి, పిరని వెంకన్న, పిరని రాజు, గారే నరేష్, గుండె రాకేష్, పిల్లి రమాకాంత్, స్థానిక నాయకులు అయిన దోకుడు దేవేందర్, వశపాక కుమారస్వామి, సంతోష్ , సోమ్లా, రాజు పార్టీ ముఖ్య నాయకులు, భారీ ఎత్తున కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం కావాలంటే ఉద్యోగులు ఏకం కావాలి

ఆగస్టు 03, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:తమ సమస్యలు పరిష్కారం కావాలంటే ఆర్టీసీలో ఉన్న క్రింది స్థాయి ఉద్యోగులందరూ ఏకమై సమావేశాలకు రావాలి అని తెలంగాణ జాతీయ మద్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. యూనియన్ నాయకులు ముందుకు రాకపోయినా ఆర్టీసీ లో ఉన్న క్రింది స్థాయి ఉద్యోగులు అందరూ ముందుకు వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయి అని అన్నారు. వెనకటికి ఒక సామెత ఉంది పిండి ఎంత ఉంటే రొట్టె అంత అవుతుందని అన్నట్లు, కార్మికులు సమావేశాలకు రాకుండా సమస్యలు పరిష్కారం అవుతాయనే ఆలోచనలో ఉన్నారని అన్నారు. కార్మికులు ఆ ఆలోచనలో ఉన్నంతకాలం సమస్యలు పరిష్కారం కావని అన్నారు. సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘాలు ఏ పిలిపిచ్చిన ఆ పిలుపునిందుకొని వెళ్లి ఆ పిలుపుని విజయవంతం చేసినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ప్రధానంగా 2021, 25 పేస్కేలు, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మికులపై పెంచిన పని భారం, యూనియన్ ల అనుమతి ఈ ప్రధాన డిమాండ్లపై పోరాటం చేస్తున్నామని అందుకు కార్మికులందరూ సహకరించాలని అన్నారు. పై డిమాండ్ల సాధనకు ప్రభుత్వంపై పోరాటం చేయాలంటే పెద్ద ఎత్తున కార్యక్రమం తీసుకోవాలని ఆ కార్యక్రమానికి కార్మికులందరూ ఏకతాటిపై వచ్చినప్పుడే ప్రభుత్వం దిగివచ్చి సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు. త్వరలోనే కార్మికుల సమస్యలపై పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. ఆ సమావేశానికి కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంత చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆదివారం వరంగల్ 1, వరంగల్ 2, హనుమకొండ డిపోలో పర్యటన చేసినట్టు తెలిపారు. డిపోల్లో ఉన్న కార్మికులను కలిసి త్వరలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశిస్తున్నామని అందుకు మీ అందరి అండ ఉండాలని కార్మికులతో అన్నారు. యూనియన్లను పక్కనపెట్టి పోరాటంలో ఎవరు ముందుంటే వారికి సపోర్ట్ చేయాలని అన్నారు. కొంతమంది కార్మిక సంఘ నాయకులు రిటైర్ అయినా అధ్యక్ష , కార్యదర్శులుగా కొనసాగుతున్నారని, జేఏసీ ఏర్పాటు చేసే ఆలోచన అశ్వధామరెడ్డికి లేదని నాకు ఛైర్మెన్ ఇస్తే నే జాక్ లో ఉంటానని ,రాజిరెడ్డికి అందరూ కలిస్తే జాక్ లో ఉంటానని, వి ఎస్ రావు ది అదే ధోరణి అని అందుకని ఎవరు పోరాటానికి ముందుకు వస్తే వారికి మద్దతు తెలపాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

# మల్టీపర్పసు వర్కర్ విధానం రద్దు చేయాలి

## పంచాయతీ సిబ్బందికి ఉద్యోగభద్రత కల్పించాలి చాగంటి వెంకటయ్య , రాగుల రమేష్ డిమాండ్

ఆగస్టు 03, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) జిల్లా అధ్యక్షులు పల్లె రామన్న అధ్యక్షతన జిల్లా మహాసభ టీఎన్జీవోస్ కార్యాలయంలో అలంకార్ లో జరిగింది. మాహాసభల సందర్భంగా వేయి స్తంభాల గుడి నుండి టీఎన్జీవోస్ భవన్ వరకు ర్యాలీ చేశారు. అనంతరం సిఐటియు జెండాను జిల్లా అధ్యక్షులు పల్లె రామన్న ఆవిష్కరించారు. ఈ మహాసభ కు ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, సిఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ లు హాజరై మాట్లాడుతూ.... గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రతినిత్యం గ్రామాలలో పారిశుద్ధం, మంచినీటి సరఫరా, విద్యుత్తు నిర్వహణ, ట్రాక్టర్ నిర్వహణ, డంపింగ్ యార్డ్ నిర్వహణ ప్రభుత్వ పథకాలలో సహకారం అనేక కార్యక్రమాలలో పాల్గొంటూన్న మరియు డెంగ్యూ మలేరియా కరోనా వంటి విపత్కర పరిస్థితులలో కూడా ప్రజల ప్రాణాలను కాపాడుతూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పారిశుద్ధ్య నిర్వహణ చేస్తున్న పంచాయతీ కార్మికుల పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వం "మట్టి పర్పస్ వర్కర్ విధానం" పేరుతో చాలా ఇబ్బందులు పెడుతున్నారని రాష్ట్రంలో అనేక జిల్లాలో ట్రాక్టర్ మరణాలు విద్యుత్ స్తంభాల పనుల నిర్వహణలో నైపుణ్యం లేని పనులు చేయడం వల్ల అనేక కార్మికులు చనిపోయారని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారము, పండుగ సెలవులు ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు ఈ మల్టీ పర్పస్ వర్కర్ విధానం పూర్తిగా రద్దు చేయాలని ప్రభుత్వానికి అనేకమార్లు చెప్పిన పెడచెవిన పెడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాల నిరసిస్తూ రాబోయే కాలంలో పోరాటాలను ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. జిల్లాలో ఆన్లైన్లో పేర్లు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే ప్రస్తుతం కొనసాగుతున్న సిబ్బందిని ఆన్లైన్లో పేరునమోదు చేయాలని, పాత కేటగిరీలను పునరుద్ధరించాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించాలని అర్హులైన పంచాయతీ సిబ్బందికి ప్రమోషన్ కల్పించాలని పారిశుద్ధ్య కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అవకాశం కల్పించాలని ట్రాక్టర్ నిర్వహణ చేస్తున్న పంచాయతీ సిబ్బందికి గ్రామపంచాయతీ ద్వారానే డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాలని ప్రమాదంలో మరణించిన కార్మికులకు ప్రస్తుత ఇస్తున్న పదివేల రూపాయలు 30 వేల రూపాయలకు పెంచాలని సంవత్సరానికి మూడు జతుల యూనిఫాంలు సరిపడా చెప్పులు సబ్బులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కార్మికులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యాలు అమలు చేయాలని, ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటమే సరైన మార్గమని అందుకు జిల్లాలోని కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభ లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బొట్ల చక్రపాణి జిల్లా కార్యదర్శి గబ్బెట. యాకయ్య, నాయకులు బండ సాంబయ్య, భోగం రమేష్, సుఖేందర్, కుమారస్వామి. సుశీల, కొత్తూరు ఏసేబు, సుందర్, రూప, పుల్ల రమేష్, కొడపాక రాజేష్, గుడ్డెం చిరంజీవి, మునగాల శ్రీనివాస్, బరిగల పూల, మాదాసి శోభ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో బిజేపి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

**ఎండపల్లి, ప్రభాతవార్త:**

స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని రాష్ట్ర, నియోజకవర్గ, బిజెపి నాయకులు పేర్కొన్నారు, మండలంలోని పాత గూడూరు లో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు రావు హన్మంత రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్థానిక ఎన్నికల సన్నాహాక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ధర్మపురి నియోజకవర్గ సంపర్క అభియాన్ ఇంచార్జీ అలాగే రాష్ట అధికార ప్రతినిధి సారంగుల అమర్నాథ్ ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి కన్నం అంజయ్య,ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు,మండల ఎన్నికల ప్రభారీ మేడవేని శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే పంచాయతీ ఎన్నికల్లో గెలుపె లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావు హన్మంత రావు,మండల ప్రధాన కార్యదర్శులు పొన్నం నరేష్, మేడిపల్లి రాజశేఖర్, మంచికట్ల రవి, బూత్ అధ్యక్షులు కొయ్యడ రజనీకాంత్ ,మెట్టపల్లి



సాగర్,ఉపాధ్యక్షులు గోపనవేణి గంగాచలం ,వ్యాల్ల పున్నం రెడ్డి, మండల కార్యదర్శులు ,శక్తి కేంద్ర ఇన్చార్జ్ లు,బిజెవైయం మండల అధ్యక్షులు జక్కుల సాగర్,కిసాన్ మోర్చ అధ్యక్షులు జిట్టవేణి రమేష్, మండల నాయకులు, జిల్లా నాయకులు, వివిధ పదాదికారులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ సంఘ బలోపేతానికి కృషి



**ఎండపల్లి ప్రభాతవార్త:**

మండల విశ్వబ్రాహ్మణ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని సంఘ నాయకులు పేర్కొన్నారు,గత రెండు నెలల క్రితం మండల విశ్వబ్రాహ్మణ సంఘం పాలక వర్గంలో కొంతమందిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్న విషయం విధితమే కాగా మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన పాలక మండలి సభ్యులు పలువురు సభ్యుల సమక్షంలో స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి స్వామి ఆలయంలో ఆదివారం రోజున ఇంకొంతమందిని ఏకగ్రీవంగా ఎన్నుకొని మండల విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా సీపెల్లి శంకర్, ప్రధాన కార్యదర్శిగా నాగసముద్రాల శ్రీనివాస్, కోశాధికారిగా మదుప మనోహర్, ఉపాధ్యక్షుడిగా సింహరాజు సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. గౌరవాధ్యక్షుడిగా ఎర్రోజు వెంకటాచారి అలాగే మండలం లోని పలు గ్రామాల నుంచి పలువురు సలహాదారులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల విశ్వబ్రాహ్మణ సంఘ బలోపేతానికి కృషి చేస్తామని సభ్యులందరూ సహకరించాలని కోరారు,ఈ కార్యక్రమంలో పలు గ్రామాల విశ్వబ్రాహ్మణులు సంఘ సభ్యులు పాల్గొన్నారు

# నృసింహాలయాన్ని దర్శించుకున్న దేవదాయశాఖ అడిషనల్ కమిషనర్

**ధర్మపురి, ప్రభాతవార్త:**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ అదనపు కమిషనర్ కూరాకుల జ్యోతి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం పాలకమండలి చైర్మన్ జక్కు రవీందర్,ఆలయ ఈవో శ్రీనివాస్ లు స్వామివారి చిత్రపటం తో పాటు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

# అడవుల అభివృద్ధికి అటవి శాఖ చేయుత

**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 03:**



అడవుల అభివృద్ధికి చేయుత నిచ్చేందుకు అటవీశాఖ చర్యలు చేపట్టింది. మేడారం సమీపంలోని అడవులు రెండెండ్ల కిందట ఇదే ఆగస్టు లో 30 తేదిన గాలి దుమారంతో కూడిన సుడిగాలి వచ్చి అడవులను కూల్చివేసిన విషయం విదితమే. అప్పటినుంచి అటవీశాఖ ఉన్నతాదికారులు ప్రణాళికలు రూపొందించారు. కూలిన చెట్లను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అభివృద్ధి పనులు చేపట్టారు. చెట్లను పెంచుటకు పటిష్టమైన పనులు చేస్తున్నారు. డి ఎఫ్ ఓ ,,,ఎఫ్ ,డి ఓ పర్యవేక్షనలో రేంజర్ సిబ్బందితో ఎల్లవేళల విధులను నిర్వహిస్తున్నారు. కూలినచెట్ల చుట్ల చుట్టు పెన్సింగు వేయించడం, చెట్లను పర్యవేక్షణ, పరశీలించుటకు, పెద్దది వాచ్ టవర్ ను నిర్మిస్తున్నారు. లక్షలాది రూపాయలను వెచ్చించి దీనిని ఏర్పాటు చేస్తున్నారు. అడవులు చిక్కబడి ఉన్నందున ఈ వాచ్ టవర్ ఎక్కిచూస్తె ఎటు 2, లేక 3 కిలోమీటర్ల దూరం పరిదిలొ ఏమి జరుగుతున్నది. పరశీలించవచ్చును. అంతెకాకుండా అడవుల్లోని చెట్లమద్యలొ దారులు, మామూలు మట్టిరోడ్లను ఏర్పాటు చేస్తున్నారు,, ఈపనులను ఇద్దరు ఉన్నతాదికారులు పరశీలిస్తున్నారు, రేంజర్ ఎల్లవేళల విదులను నిర్వహిస్తు పనులు చేపిస్తున్నారు ఆహర్శిశలు అడవుల అభివృద్ధి, వన్యప్రాణుల సంసరక్షణ, మొక్కల పెంపకం చెక్ పోస్టువద్ద ఉండటం పర్యవేక్షన చేస్తున్నారు, కూలిన అడవులు సంరక్షణలొ మేడారం,,తాడ్వాయి,వైల్డ్ లేఫ్ అదికారులు, సిబ్బంది కృసిని అటవీశాఖ రాష్ట ఉన్నతాదికారులు అభినందిస్తున్నారు. మేడారం సందర్సించిన సందర్బంగా మంత్రిసీతక్క, కలెక్టర్ దివాకర్ టి ఎస్ ,అదనపు కలెక్టర్ పరశీలించారు ప్రదానరోడ్డు నుంచి మేడారం సమీపం వరకు కూలిన అడవుల పరిరక్షణ చేయడం, ఎల్లవేళల రోడ్డువెండి విదులు నుర్వహిస్తూ, కనిపించడం, ఎండి,వాన అనకుండా పర్యటించడం చూసి అభినందనలు తెలిపుతున్నారు.

# ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లాలో కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐ జె యు జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి లు పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలతో ఘన నివాళ్లు అర్పించినారు. ఈ సందర్భాన్ని పుష్కరించుకుని డిక్కీ కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతూదేశానికి అంబేద్కర్ అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోనుటకై ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈరోజు బడుగు, బలహీన వర్గాలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం అవుతున్నారు అంటే అంబేద్కర్ చేసిన కృషి ద్వారానే సాధ్యమైందని అన్నారు. వారి జీవితాన్ని త్యాగం చేసి అణగారిన, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడి రాజ్యాంగ బద్దంగా సాధించి చట్టరూపంలో కార్యరూపం సాధించుటకు అహర్నిశలు పాటుపడ్డారు. ఆనాటి కాలంలో అంబేద్కర్ ఎదురుకున్న సంఘటనలను భవిష్యత్ తరాలకు మళ్ళీ రావద్దని రిజర్వేషన్స్ అనే రక్షణను, రాజ్య పదవులను రిజర్వేషన్స్ ప్రకారం కేటాయించి అందులో వారే పోటీ చేసి పరిపాలనలో భాగస్వామ్యం అయ్యేలా ఆలోచన చేసిన వారి మేధస్సు ఎలా సాధ్యమైందో అశ్చర్యం వేస్తుందన్నారు. విదేశాలకు వెళ్లి న్యాయశాస్త్రంలో పట్టాపొంది అట్టి జ్ఞానంతో దేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా పని చేసిన వారి సేవలు అనిర్వచనీయమన్నారు. అనంతరం ఐ.జె.యు జిల్లా ప్రధాన కార్యదర్శి సంపూర్ణ చారి మాట్లాడుతూ ఆనాటి సమాజంలో అంటరాని కులంగా పాటించబడిన మహర్ కులం లో జన్మించిన అంబేద్కర్ కేవలం చదువు ద్వారానే ప్రపంచ మేధావిగా గుర్తించబడ్డారని కొనియాడారు. వర్గాల సంక్షేమం, హక్కుల కోసమే పోరాడరని అన్నట్టు. అంబేద్కర్ ఆశయాలను భవితరాలకు అందించు కార్యక్రమం లో అన్ని రకాలుగా తమ అసోసియేషన్ సహకారం అందిస్తుందని తెలిపారు. అనంతరం నిర్వాహకులు అతిథులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఐజేయు ట్రెజరర్ సిరిసిల్ల వేణుగోపాల్ , సహాయ కార్యదర్శి రాజ్ కుమార్ , టి డబ్ల్యూ జె ఎఫ్ ప్రధాన కార్యదర్శి మేనేని రవీందర్ రావు, సహాయక కార్యదర్శి తెలంగాణ శక్తి ఎడిటర్ అనంతుల కాంతారావు , మట్టి పూలు ఎడిటర్ తక్కళ్ళ దేవయ్య , అక్షర న్యూస్ ప్రతినిది ప్రసాద్ , అంబేద్కర్ సంఘం నాయకులు రిటైర్డ్ ఎంఈఓ మద్దెలనారాయణ , కాయితి శ్రీనివాస్, బొల్లం ప్రభాకర్, దాసరి లచ్చయ్య, కంటె అంజయ్య, దాసండ్ల కమలాకర్,జవ్వాజి శంకర్, చెటపెల్లి రాజనర్సు,నర్ర రాజేందర్, బుయ్య శాంతయ్య, మూగల జలందర్, బత్తుల రాజేందర్, శ్రీపతి మనోహర్, గుంటూరు నారాయణరెడ్డి,సుద్దాల జలాదిశ్వరి అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని సన్మానించిన మంత్రి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి,ప్రభాతవార్త:**

ధర్మపురి పట్టణ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సన్మానించారు. మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఇటీవల ఎన్నిక కాగా ఆదివారం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మున్నూరు కాపు సంఘం పట్టణ శాఖ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేష్ తో పాటు కార్యవర్గాన్ని మంత్రి సన్మానించారు.

# సి.సి. కెమెరాలను ప్రారంభించిన ఎస్.ఐ

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రిచవచ్చుని ఎస్.ఐ. అచ్చు కమలాకర్ అన్నారు. పై అధికారుల ఆదేశానుసారం ఎస్.ఐ. సూచన మేరకు, గోవిందరావుపేట మండల కేంద్రంలో వ్యాపారులు శ్రీనివాస్, బాలాజీ ఫర్టిలైజర్స్ , రమణ, వంశీ ఫర్టిలైజర్స్ షాపు లో ఏర్పాటు చేసిన సీ.సీ. కెమెరాలను ఆదివారం ఎస్సై ప్రారంభించారు. సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, మండలంలో నేర నియంత్రణ కొరకు వ్యాపారస్తులు కెమెరాలు పెట్టుకోవాలని,వారి షాపు పరిసరాలు కనిపించేలా , కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని, తెలిపారు, నేరాలను పరిష్కరించడంలో సీసీ కెమెరాలో, నమోదయిన దృశ్యాల ఆధారంగా నేరస్తులను గుర్తించడంతో పాటు, నేరం జరిగిన తీరును తెలుసుకోవడం సులభమవుతోంది అని అన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

*పెన్ పహాడ్, ఆగస్టు 3( ప్రభాత వార్త )*

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్ తెలిపారు. జనరల్ తనిఖీల్లో భాగంగా ఆదివారం సాయంత్రం ఆయన పెన్ పహాడ్ పోలీసుస్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయిని అమ్మిన, సేవించిన చట్టరీత్యా నేరం అని ఎవరైనా అనుమానితులు కనిపిస్తే 100 కి డయల్ చేయాలని సూచించారు. సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోషల్ మీడియాలో వచ్చే ఏపీకే ఫైల్స్ ఇన్స్టాల్ చేసుకోవద్దని సూచించారు. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు విద్వేషాన్ని రెచ్చగొట్టే పోస్టులు పెట్టినట్లయితే వారిపై చట్టరీత్యా



చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం రికార్డు లు తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలు పరిశు భ్రంగా ఉంచడంలో పెన్ పహాడ్ ఎస్ఐ కాస్తల గోపికృష్ణ పనితీరును మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్సై కస్తాల గోపికృష్ణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 03 ప్రభాతవార్త:*



యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారు అని చండూరు ఆర్డీఓ వందనపు శ్రీదేవి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయిలో యోగాసన సెలక్షన్స్ నిర్వహించారు. పది సంవత్సరాలనుండి యాభై అయిదు సంవత్సరాల వయస్సు మధ్య వివిధ విభాగాలలో యోగాసన పోటీలు విజయవంతంగా జరిగాయి. తొమ్మిది విభాగాలలో ప్రథమంగా నిలిచిన తొమ్మిది మంది నీ రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యమని, అందుకు ప్రతి ఒక్కరికి యోగ నేర్చుకోవాలని, ఆరోగ్యం బాగుంటేనే కుటుంబం, సమాజం, దేశం బాగుంటాయని వందనపు శ్రీదేవి అన్నారు. ప్రపంచ ఆరోగ్యం కోసం మన ప్రధాని యోగాను ప్రపంచంలోని సుమారు నూటా ఏనభై నాలుగు దేశాలకు అందించారని యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తీకుళ్ళ సాయిరెడ్డి అన్నారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి, పాల్గొన్నవారికి సూర్యాపేట మండలవిద్యాధికారి శేషగాని శ్రీనివాస్ గౌడ్ సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ఔత్సాహికులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు యోగ శిక్షనను ఇచ్చి ఆరోగ్యవంతమైన భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అఖిల భారత స్థాయిలో మెడల్స్ పొంది మన సూర్యాపేట జిల్లాకు మంచిపేరు తేవాలని యోగసాదకులను కోరారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ రావు మాటాడుతూ సూర్యాపేట కు యోగ సాధనలో మెడల్స్ సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతాము అన్నారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో జరుగబోయే పోటీలలో గెలుపొందిన వారు పాల్గొని సూర్యాపేట కు మంచిపేరు తెస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు. ప్రథమ స్థానం పొందిన యోగ సాదకులు ఉగ్గం సమాన్విత, కీత శ్రీకార్తీకేయవర్మ, జి.వైష్ణవి, తోకల మహేశ్వరి, గరు డాచలం బానుప్రసాద్, సంగబోయిన బిందు, దేశగాని ఉప్పలయ్య, గూడూరు నాగేశ్వర్ రావు, కీత శ్రీనివాస్ రావు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈకార్యక్రమంలో పి. డి. అయితగోని శ్రీనివాస్, అసోసియేషన్ కార్యదర్శులు జుట్టుకొండ నవీన్, రవిరాల చంద్రశేఖర్, బానుప్రకాష్, రంగారావు, ఉప్పలయ్య, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, యోగ సాధకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలి

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 03, ప్రభాతవార్త:*

ఆదివారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశం జిల్లా నాయకులు భీమనపల్లి ప్రకాష్ అధ్యక్షతన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లెనిన్ నగర్ పిడిఎస్యు కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి హాజరైన పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వలన ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో లక్షల రూపాయల వసూలు చేస్తున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు, కళాశాలలను నడిపిస్తున్న, ఫీజులు దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు అడ్డుకట్ట వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మోలిక వసతులు లేక టీచర్ పోస్టుల ఖాళీల మూలాన విద్య వ్యవస్థ కుంటుపడుతున్నది అన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. విద్య బాగు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి 7 శాతానికి మించి బడ్జెట్ కేటాయించకపోవడం మూలాన ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడి తప్పింది అన్నారు. వెంటనే విద్యారంగానికి 15!! నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించకుండా కాలయాపన చేస్తూ 500 పైగా ఎంఈఓ, 28 డిఇఓ



పోస్టుల ఖాళీలల మూలాన క్షేత్రస్థాయిలో పరిశీలన చేసే విద్య అధికారులు లేకపోవడం వల్ల గురుకులాలలు, సంక్షేమ హాస్టల్లో నిత్యం విద్యార్థులు కల్తీ ఆహారంతో అస్వస్థకు గురవుతున్నారని వాపోయారు. అలాగే విద్య ప్రమాణాలు దెబ్బతింటున్నాయి అని అన్నారు. పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 8000 కోట్ల రూపాయల పెండింగ్ ఫీజు విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు ఐతరాజు నవీన్, ఉత్తరాది నితిన్, పవన్, పేర్ల మనీషా, విజయ్, సయ్యద్ వాజిద, మహమ్మద్ అలీ, జాన్ సైదా, గద్దల శృతి తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లిఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరిగే సభకు తరలి వెళ్లిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

*తుంగతుర్తి. ఆగస్టు 3. ప్రభాతవ*

హైదరాబాద్ లో నాంపెల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరిగే ఆర్య వైశ్య రాజకీయ రణ భేరి సభకు మండలం లోని ఆర్య వైశ్య లుభారీగా ఆదివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ తాడికొండ సీతయ్య మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలతో పాటు ఎమ్మెల్యే ,ఎంపీ ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాకు మా జనాభా దామాషా ప్రకారంగా అన్ని రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలని. పేద. మధ్య తరగతి. కుటుంబాలకు విద్య. ఉద్యోగం. సంక్షేమ పథకాలు వర్తించే విధంగా బోర్డు ఏర్పాటు చేయాలని. వైశ్య బంధు. ఇవ్వాలంటూ మండల కేంద్రం లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు ఈగ నాగన్న, ఈగ లక్షయ్య. బండారు దయాకర్ ,గోపారపు సత్య నారాయణ, ఒరుగంటి అశోక్. తల్లాడ కేదారి , ఒరుగంటి శ్రీనివాస్. గుమ్మడివెల్లి సోమయ్య, గుండా శ్రీనివాస్. అమంచి సోమన్న. ఈగ సోమయ్య. మాశెట్టి వెంకన్న తో పాటు అన్ని గ్రామాల వైశ్యులు పాల్గొన్నారు.



## పబ్లిక్ క్లబ్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ భూమి

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 03, ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో షాపింగ్ కాంప్లెక్ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ గతంలో నేను కార్యదర్శిగా ఉన్నప్పుడు 51 దుకణాలతో షాపింగ్ కాంప్లెక్స్ ను నిర్మించి పబ్లిక్ క్లబ్ కు నెలకు 3లక్షల రూపాయల వరకు ఆదాయ మార్గం వచ్చే విధంగా చేశామన్నారు. గత సంవత్సరం ఇదే తారీఖున కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశామని గత పాలకవర్గం చేసిన అవినీతిని తప్పిదాలను సరిచేయడానికి 6 నెలల సమయం పట్టిందని త్వరలో 365 రోజులు సూర్యాపేట పట్టణ ప్రజలకు, పబ్లిక్ క్లబ్ సభ్యులకు అందుబాటులో ఉండేలా స్విమ్మింగ్ ఫుల్ నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజద్ అలి, పబ్లిక్ క్లబ్ ఉపాధ్యక్షుడు మర్రు హనుమంతరావు, కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు శెనగాని రాంబాబు గౌడ్, బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్, ఫరిదోద్దీన్ అహ్మద్, పోలేబోయిన నర్సయ్య యాదవ్, గవ్వ కేశవ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, నిమ్మల వెంకటేశ్వర్లు, చల్లా సత్యనారాయణ, పబ్లిక్ సీనియర్ సభ్యులు కుమ్మరికుంట్ల లింగయ్య, వెలుగు కరుణాకర్, సంపత్, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామికి పవిత్రోత్సవములు

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 03, ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని శ్రీ స్వామి దేవస్థానంలో పవిత్రోత్సవములు కొనసాగుతున్నాయి. రెండవ రోజు అగ్ని ప్రతిష్ట, మూల మంత్ర హోమములు శ్రీ పాంచరాత్ర ఆగమ పండితులు యజ్ఞాచార్యులు నల్లాన్ చక్రవర్తుల హరిచరణ్ ఆచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి పవిత్ర మాల అలంకరణ నిర్వహించారు. యాగశాలలో ద్వార, తోరణ, ధ్వజ, కుంభ ఆరాధనలు నిర్వహించి యజ్ఞ కుండం లో అగ్నిప్రతిష్ట చేసి మూల మంత్ర హోమాలు నిర్వహించి నిత్య పూర్ణాహుతి కొనసాగించారు. తదనంతరం స్వామివారికి నివేదన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరెడ్డి అర్చకులు సంకర్షణచార్యులు శ్రీహరి ఆచార్యులు ఫణికుమార్ ఆచార్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 3లక్ష ఎల్ ఓ సి అందజేత

*తిరుమలగిరి ఆగస్టు 3*

అనారోగ్యం బారిన పడిన బందెల ప్రమీల కు సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సాయం కొరకు మంత్రి కొండా సురేఖ తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు ఆదేశానుసారంతిరుమలగిరి మండల పరిధి తాటిపాముల గ్రామానికి చెంది బందెల ప్రమీల కొన్ని నెలల అనారోగ్యంతో బాధపడుతున్నారు ఆదివారం నాడు తాటిపాముల గ్రామంలో ఎల్ఓసి చెక్కులు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు అభాగ్యుల పాలిట ఆరాధ్య దైవంగా నిలుస్తున్నా సీఎం రేవంత్ రెడ్డి సహాకరించిన కోల రమేష్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని అందించిన ముఖ్యమంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

